ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్రవారము, మార్చి 23, 2007

12 వ శా. స. IX స. వాల్యూం -- V నంబరు --1

శక సంవత్సరము - 1929, చైత్రం - 2

**FRIDAY, THE 23rd MARCH, 2007**

**12 L.A. IX S. VOL-- V No. - 1**

**2 - Chaitra, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి.నరేంద్రకుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( తొమ్మిదవ సమావేశము ః ఇరవై ఐదవ రోజు )
శుక్రవారము, మార్చి **23, 2007**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** సభా సమక్షంలో ఉంచిన పత్రములు

**4.** **2007–2008** సం.పు ఆదాయ–వ్యయ పట్టిక (బడ్జెట్) –పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **XXVI (26)** - మతసంబంధ ధర్మాదాయాల నిర్వహణ

అభ్యర్థన నెం. **XL (40)** - ప్రభుత్వ రంగ సంస్థలు

అభ్యర్థన నెం. **XXXIX (39) -** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు

అభ్యర్థన నెం. **XXIX (29)** - అడవులు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం

అభ్యర్థన నెం. **XX (20)** - కార్మిక ఉపాధి కల్పన

(ప్రతిపాదించబడినవి)

5. సభా కార్యక్రమము

----------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER : Let me first read out the Adjournment Motions.

1) An Adjournment Motion given notice of by Sri Yanamala Ramakrishnudu and others regarding " According permission for the private SEZs without formulating the rules and large-scale irregularities in the acquisition of Agricultural Lands.

2) An Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao Garu and others regarding " Regularization of Services of Medical, Mara-medical and Staff Nurses working on Contract Basis."

3) An Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah garu and others regarding " Regularization of Services ANMs, Staff Nurses and other Para-Medical Staff working on Contract Basis since four years and also filling up the of posts of Para-medical Staff."

4) An Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy Garu and others regarding " Filling up of posts of Para-Medical Staff and ANMs to immediately give better medical services to the common people."

5) An Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy Garu regarding "Agitation among the people on attack of Toddy Shop in Dhulpet Area by the Excise Officials causing death of one person."

6) An Adjournment Motion given notice of by Sri Komireddy Ramulu Garu regarding the " Need for Free Medical Insurance Coverage to Rural Poor, Agricultural Labourers and Beedi Workers."

All the said Adjournment Motions have been disallowed.

(Though the notices for various Adjournment Motions have been disallowed, the Members from Opposition Parties started pleading with the Chair requesting to allow a discussion on the subjects raised by them)

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్) : సార్, ఒకవైపు సభ జరుగుతుండగా, శాసనసభ నుండి రెండు కిలో మీటర్ల దూరంలో ఎక్సైజ్ పోలీసులు దాడులు చేసి ఒకర్ని చంపేశారు. ఇది ఏ న్యాయం సార్?

శ్రీ చాడ వెంకట రెడ్డి (ఇందుర్తి) : సార్, పేద వాళ్లకు వైద్యం అందక అవస్థలు పడుతున్నారు.

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : సార్, కంట్రాక్ట్ బేసిస్ మీద పనిచేస్తున్న నర్సింగ్ స్టాఫ్, ప్యారా మెడికల్ స్టాఫ్, డాక్టర్ల సర్వీసుల్ని తక్షణమే రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం ఉంది. కంట్రాక్టు విధానాన్ని పూర్తిగా కనిపించకుండా చేయాలి.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, చాల చోట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

MR. SPEAKER : Except one or two, all the remaining Adjournment Motions were given on similar subject. నోముల నర్సింహయ్యగారు, వెంకట రెడ్డిగారు, విజయరామారావుగార్లు ఒకే అంశం మీద అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. ఇప్పుడు మీరంతా సమయాన్ని కాపాడుకుంటే మీరు లేవనెత్తిన అంశాల్ని డిమాండ్స్ చర్చకు వచ్చినపుడు మాట్లాడవచ్చు. Today, there is also a Short Discussion. You can discuss in that or if you like to come in a different form, you can also avail that opportunity.

డా. జి. విజయరామారావు : మంత్రిగారిని స్పందించమనండి. లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు రెడీగా ఉన్నారు.

ఉ.8.40

మిస్టర్ స్పీకర్ : మీరంతా సీనియర్ శాసనసభ్యులు. మీ అందరికీ తెలుసు. ఈ రోజు డిమాండ్స్ నడిచే సమయంలో మీరు మీ అంశాల గురించి లేవనెత్తవచ్చు. అవకాశాలున్నాయి. Today is Friday, a Non-Official Day. There are Non-Official Resolutions. So, you have to save time.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : సార్, రోశయ్యగారు వాగ్దానాలు చేశారు. రోశయ్యగారు లేచేటట్లు ఉన్నారు. మీరు వారికి ఒక డైరక్షన్ ఇవ్వండి. మేము కూర్చొంటాము.

MR. SPEAKER : We have Short Discussion in today's agenda. మీ మీ సమయాల్ని ఈ రోజు కాపాడుకుంటే అన్నీ మాట్లాడవచ్చు. ఎందుకంటే, మీరు మీ సమయాన్ని కాపాడుకుంటే, మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ అన్నింటి గురించి డిమాండ్స్‌లో మాట్లాడే స్కోప్ ఉంది. That should be taken up in Demands also. మీరు అడిగిన ప్రకారం ఈ రోజు షార్ట్ డిస్‌కషన్ కూడా ఉంది. అంతేకాకుండా ఈ రోజు శుక్రవారం, నాన్ అఫీషియల్ డే. నాన్ అఫీషియల్ రిజల్యూష్యన్స్ ఆల్‌రెడీ మూవ్ అయి ఉన్నాయి. We have to finish up this agenda.

శ్రీ నోముల నర్సింహయ్య : తమరు అటు ఒక మాట చెప్పండి. మేము కూర్చొంటాము.

(శ్రీ జి. కిషన్ రెడ్డి నుండి అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER : Kindly co-operate. You people are enjoying the maximum time of the House. Today we got a heavy agenda. Unless you co-operate, it can not be completed. Kindly avail other options.

శ్రీ చాడ వెంకట రెడ్డి : ఇంకా సభ ఎన్ని రోజులు జరుగుతుంది సార్. అప్పుడే అయిపోవచ్చింది.

డా.జి. విజయరామారావు : డిమాండ్స్ చర్చకు వచ్చే అవకాశమే లేదు. కాబట్టి మంత్రిగారిని స్పందించమనండి.

డా.జి. విజయరామారావు : ఇది పేద వాళ్లకు సంబంధించినది. వైద్యానికి సంబంధించిన అంశం సార్. డిమాండ్స్‌లో చర్చకు వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంది.

శ్రీ నోముల నర్సింహయ్య : మీరు చెప్పితే, రోశయ్యగారు లేస్తారు. సార్, ఒక్క తెలుగుదేశం పార్టీని మినహాయిస్తే, మూడు రాజకీయ పార్టీలు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. మీరు మంత్రిగారికి ఒక డైరక్షన్ ఇవ్వండి. ఎప్పటిలోగా చేస్తారో చెప్పమనండి.

MR. SPEAKER : You can raise this thing even during the Zero Hour.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మంత్రిగారు రెడీగా ఉన్నారు. మీరు ఒక మాట చెప్పండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, రెండు కిలో మీటర్ల దూరంలో ఎక్సైజ్ పోలీసులు ధూల్‌పేటలో రేయిడ్ చేసి, ఒకర్ని చంపేశారు ...

(ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్యగారూ, మీ ఒక్క అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద మంత్రిగారు సమధానం చెప్పితే, మిగతా వాళ్లు మా దాని గురించి ఎందుకు చెప్పరు అని అడుగుతారు. The Government may or may not respond. It is not binding on them.

In this House, Members are well versed with the rules. Once, the Adjournment Motion has been disallowed, it can not be discussed again.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అదే చెపుతున్నాను..

శ్రీ నోముల నర్సింహయ్య : సాంప్రదాయం ఉంది సార్.

మిస్టర్ స్పీకర్ : సాంప్రదాయం ఉంది. అందుకే చెపుతున్నాను. In tune with the spirit of Parliamentary Democracy and going by the mood of the House, just to pacify Members, we are continuing the practice. మినిస్టర్‌గారు అప్పటికప్పుడు has to respond means, it is not binding on him. ఇప్పుడు నర్సింహయ్యగారు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద మంత్రిగారు స్పందిస్తే, కిషన్‌రెడ్డిగారు లేచి తన దాని గురించి కూడా చెప్పమంటారు. Then the very purpose of disallowing does not carry any meaning. మీరు చూడండి, that is reason why, ఏవయితే డిస్‌అలౌ అయ్యాయో, నేను ఏవయితే అడ్జర్న్‌మెంట్ మోషన్స్ చదివి డిస్‌అలౌ చేశానో, అవన్నీ సభలో ఇతర రూపంలో చర్చించడానికి వేరే రూల్ కింద ప్రొవైడ్ చేస్తున్నాను. Most of them were taken up. So, kindly avail

those provisions. Again do not start compelling. I am not telling that some adjournment motions are important and some are not.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, ఒకే అంశం మీద నాలుగు రాజకీయ పార్టీలు ఇచ్చాయి.

MR. SPEAKLER : Why am I calling to my chamber. నేను మిమ్మల్ని నా ఛాంబర్స్‌కు వచ్చి కలవమని ఎందుకు చెపుతున్నాను. రెండు నిమిషాలు మాట్లాడి , టీ తాగడం కొరకు కాదు. సమస్యను పరిష్కరించడానికి, సభా సాంప్రదాయాల్ని కాపాడటానికి, only to save the time of the House.

(ఈ దశలో శ్రీ కె.రోశయ్య లేవబోయి, తిరిగి కూర్చొన్నారు)

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, మంత్రిగారు లేచారు. ఆయనకు అవకాశం ఇవ్వకపోతే బాధ పడతారు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ అంటే సిపిఐ, సిపిఎం, టిఆర్ఎస్ ...

శ్రీ ఇ. దయాకర్ రావు (వర్ధన్నపేట) : మేము అగుపడటం లేదా?

శ్రీ కె. రోశయ్య : దయాకర్‌రావూ, మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ వేరు. మీరు కనపడకపోవడం ఏమిటి? సార్, మిత్రులు దయాకర్‌రావుకు ఒకటే చెపుతున్నాను. వారు ఇచ్చిన అన్ని అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌కు సంబంధించి జవాబు చెప్పే ప్రజ్ఞాపాటవాలు, అన్ని తెలివితేటలు కల్గిన వాడిని కాను. మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్‌కు సంబంధించినంత వరకు మూడు పార్టీల వాళ్లు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. కాబట్టి దాని విషయమై రెండు మాటలు మాట్లడటానికి ప్రయత్నం చేస్తాను. అధ్యక్షా, వాళ్లు ఇప్పటికిప్పుడు అడ్జర్న్‌మెంట్ మోషన్ రూపంలో తీసుకుని రావడం, ఒకసారి అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్అలౌ అయిన తరువాత, దాని మీద ఇప్పటికిప్పుడు నేను సమాధానం చెప్పడం రెండూ ఉత్తమం కాదు. నా నమ్మకం ఏమిటంటే, కూర్చొని, కన్సల్టేషన్ ద్వారా వారి సలహాలు తీసుకుని, సిస్టమ్‌ను ఇంప్రూవ్ చేయడానికి ప్రయత్నం చేయడం. నిన్న గాక మొన్న కూడా నిమ్స్ హాస్పిటల్ ఇంప్రూవ్‌మెంట్ గురించి మీటింగ్ పెట్టాను. అయితే అందరూ రాలేకపోయారు. కారణం నాకు తెలియదు. ఏమైనా కొన్ని లోపాల గురించి డిస్కస్ చేసుకున్నాము. అదే విధంగా వారితో కూర్చోడానికి నాకేమి అభ్యంతరం లేదు. డిమాండ్స్ మీద వాళ్లు మాట్లాడవచ్చు. డిమాండ్స్ మీద కూడా అప్పటికప్పుడు సమస్య పరిష్కారం కాదు. ఒకటి...Doctors working on Contract Basis were taken regular basis. రెండవది, ఈ విషయానికి సంబంధించినంత వరకు మీ అందరికీ తెలుసు, nursing and para-medical staff are taken through contract system. అయితే ఆ నీడ్‌ను ఫిల్ అప్ చేయడానికి, వాళ్లను రెగ్యులరైజ్ చేయడానికి చాలా ప్రాబ్లమ్స్ ఉన్నాయి. ఒక్క మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ ఇష్యూనే సార్టవుట్ చేస్తే కాదు. జిఏడి సర్వీసెస్ అధికారుల్ని కూర్చోపెట్టుకోవాలి. ఒక దగ్గర ఒక పద్ధతి అనుసరిస్తే, మిగిలిన డిపార్టుమెంట్లో ఇంకొక పద్ధతి అనుసరిస్తే బాగుండదు. అపాయింట్‌మెంట్స్ డిస్ట్రిక్ట్ లెవల్‌లో జరుగుతాయి. ఒక జిల్లాలో ఒక పద్ధతిలో, ఇంకొక జిల్లాలో ఇంకొక పద్ధతిలో జరుగుతుంది. Uniformity లేదు. కాబట్టి అవన్నీ ఇక్కడ తేలేవి కాదు. ఇక్కడ చర్చ చేస్తే ఉపయోగం లేదు. కాని నీడ్ ఉంది. కాబట్టి క్రమ క్రమంగా రెగ్యులరైజ్ చేస్తున్నాము. సిస్టమ్ లేకుండా, straight away గా తీసుకోవడం కాదు. కనుక

ఎప్పుడైనా సరే వీలు చూచుకుని, మీతో మాట్లాడి మీ సలహాలు తీసుకోవడానికి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్ : ఎస్....క్వశ్చన్ నంబరు 7452 .....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) : సార్, మా అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద ప్రభుత్వం చేత ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

MR. SPEAKER : If you want a statement on SEZ, you please give a notice under a different rule. I will certainly examine it.

(శ్రీ జి. కిషన్‌రెడ్డి నుండి అంతరాయం)

రామకృష్ణుడుగారు ఇచ్చిన దాని మీద ఆల్‌రెడీ, లాండ్స్ విషయమై ఈ రోజు షార్ట్ డిస్‌కషన్ ఉంది.

శ్రీ వై. రామకృష్ణుడు : దానికి నోటీసు అక్కర్లేదు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : సార్, అసెంబ్లీకి రెండు కిలో మీటర్ల దూరంలో ఎక్సైజ్ పోలీసులు ఒకర్ని చంపారు. దాని గురించి సభలో మాట్లాడకపోతే న్యాయం జరగదు. ప్రభుత్వం స్పందించాలి.

MR. SPEAKER : Kishan Reddy Garu, you can raise the issue in Zero Hour and the Government will respond to it.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### జిల్లా సహకార బ్యాంకుల స్థాపన

ప్రశ్న నెం. 136 (7452)

సర్వశ్రీ కె. కళా వెంకటరావు (ఉణుకూరు), కె.సుబ్బారాయుడు (నర్సాపురం), ఇ. దయాకర్‌రావు,జి.ఎస్.ఎస్. శివాజి (సోంపేట),ఎ.ఎస్. మనోహర్ (చిత్తూరు), పి.రంగనాయకులు (హిందూపు రం) – గౌ. సహకార శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

(అ) రాష్ట్రంలో సొసైటీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన జిల్లా సహకార బ్యాంకుల నిర్వహణ విఫలమైన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(ఆ) అయితే, కొన్ని బ్యాంకులలో రుణాల మంజూరు, వసూళ్లలో అవకతవకలు జరుగుతున్న విషయం వాస్తవమేనా?

(ఇ) పెద్ద సంఖ్యలో కాలం ముగిసిన డిపాజిట్లను తిరిగి చెల్లించడంలో బ్యాంకులు ఘోరంగా విఫలమైన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి?

**సహకార శాఖ మంత్రి (శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ ) :**

(అ) లేదండీ
(ఆ) లేదండీ
(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ కె. కళా వెంకటరావు : సార్, మంత్రిగారు మాట్లాడుతూ, ఎ, బి ప్రశ్నలకు లేదండీ, సి ప్రశ్నకు ఉత్పన్నం కాదు అని చెప్పారు. ఎప్పుడూ రిపీటెడ్‌గా ఇచ్చే సమాధానాలే. కోఆపరేటివ్స్‌కు సంబంధించి అభివృద్ధి కోసమే వాటిని పెట్టామని చెప్పారు. ఒకటి, రెండు జిల్లాలు తప్ప, మన ఆంధ్రప్రదేశ్‌లో మిగిలిన అన్ని జిల్లాల్లో కోఆపరేటివ్ సొసైటీస్ అన్నీ కూడా defunct అయిన విషయం ప్రభుత్వ దృష్టిలో ఉందా లేదా? ఉంటే, ఏమి చేయబోతున్నది? రెండవది, కొన్ని బ్యాంకుల్లో రుణాలు మంజూరు చేయడంలో అవకతవకలు జరుగుతున్నాయి. అప్పు తీర్చే వాడికి కింది లెవల్‌లో తిరిగి అప్పు దొరకడం లెదు. ఎవరయితే తీర్చకుండా ఉంటున్నారో, సెంట్రల్ గవర్నమెంట్‌లో గాని, స్టేట్ గవర్నమెంట్‌లో గాని, రాయితీ పొందడంలో గాని రుణాలు మాఫీ గాని వచ్చేటప్పుడు బెనిఫిట్ పొందేది అక్కడ ఎవరైతే పెత్తందారీగా ఉంటారో, బినామీ పేర్లతో లోన్లు వాడుకుంటున్నారో, వారే అధికంగా సొసైటీల నుండి, బ్యాంకుల నుండి లోన్లు పొందుతున్నారు. ఎవరైతే సొసైటీల మెంబర్లుగా ఎలక్టు అవుతున్నారో, వాళ్లు కింది స్థాయి స్టాఫ్‌తో కలిసి పెద్ద పెద్ద వాళ్లే ఋణాలు పొందుతున్నారు. షార్ట్ టర్మ్ లోన్స్ కాని, లాంగ్ టర్మ్ లోన్స్ కాని అన్నీ వాళ్లే తీసుకుంటున్నారు. దాని వల్ల సన్నకారు, చిన్నకారు రైతులకు ఎక్కువ లాభం లేకుండా పోతున్నది. ఋణాలు పొందిన పెద్ద పెద్ద వాళ్లు వడ్డీలను ఎప్పుడు మాఫీ చేస్తారా, ఋణాల్ని ఎప్పుడు మాఫీ చేస్తారా అని చూస్తూ, రుణాలు తిరిగి చెల్లించకుండా ప్రయత్నిస్తున్నారు. బ్యాంకులు పాడవడానికి ఇది కూడా ఒక కారణం. కాబట్టి దీని విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది?

మూడవది, మెచ్యూర్ అయిన డిపాజిట్లను సకాలంలో తిరిగి డిపాజిట్‌దార్లకు చెల్లించడం లేదు. భూములకు ఇచ్చే నష్టపరిహార మొత్తాన్ని కాని, ఇతర మొత్తాల్ని కాని రైతులు, మన ఊరిలోనే ఉంది కదా అని కోఆపరేటివ్ బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకుంటున్నారు. ఎమ్.ఎల్.ఏ.లందరికీ తెలుసు అని నేను అకుంటున్నాను. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో నెలకు ఒక కేసు అయినా వస్తుంది --మెచ్యూర్ అయినా డిపాజిట్ తిరిగి చెల్లించడం లేదనో, లేకపోతే, పిల్ల పెళ్లికు డబ్బు అవసరం ఉంది, సగం అయినా ఇవ్వండని డిపాజిట్‌దార్లు బ్యాంకుల్ని అడగటం జరుగుతుంటుంది. ఇటువంటి విషయాల్లో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది? ఎందుకు మీరు ఫేయిల్ అయ్యారు? మంత్రిగారు మాత్రం లేదండీ, లేదండీ అన్నారు. కనీసం ఇప్పుడు నేను అడిగిన ఈ మూడింటికి అయినా సరైన సమాధానం చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, పెద్దలు కళా వెంకటరావుగారు చెప్పినట్లుగా, వారు వేసిన క్వశ్చన్‌ను ఒకసారి చూడండి. సొసైటీల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన జిల్లా సహకార బ్యాంకుల నిర్వహణ విఫలమైన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా అని అడిగారు. అంటే కళా వెంకటరావుగారు అడిగిన ప్రశ్నలన్నీ కూడా మూడు సంవత్సరాల కిందట వచ్చిన ఈ ప్రభుత్వానికి వర్తించవు. అవి ఏవైనా వర్తిస్తాయంటే, గత ప్రభుత్వానికే వర్తిస్తాయి. దురదృష్టం ఏమిటంటే, మొన్న కూడా ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, he stated that Government is a continuous process. వాళ్లు ఏదైనా మంచి చేసి, ఆ మంచిని ఇమ్మిడియేట్‌గా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి అందచేసి ఉంటే, ఆ మంచిని చెడుగా చేస్తుంటే, మమ్మల్ని నించోబెట్టి చొక్కా పట్టుకుని అడిగితే అర్థం ఉంది సార్.

ఉ. 8.50

వాళ్లు చేసి మా చొక్కా పట్టుకుంటే దీన్ని ఏమనాలి? ఇందాక నెహ్రూ గారితో అన్నాను, ఎందుకంటే ఆయన తెలుగుదేశం పార్టీలో కొంతకాలం పనిచేశారు కాబట్టి. ఎందుకంటే యన్.టి. రామారావు గారితోనే నిజమైన తెలుగుదేశం పోయింది. దీన్నిబట్టి చూస్తూ వుంటే ఒక ఛీటింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ లాగా వుంది తప్ప ఒక పొలిటికల్ పార్టీగా నేను అనుకోవడం లేదు.

శ్రీ కె. కళా వెంకటరావు:అధ్యక్షా, వారేం మాట్లాడుతున్నారు?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: వారు సహకార వ్యవస్థను నిర్వీర్యం చేశారు. అధ్యక్షా, నేను ఒకటే చెబుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారు సబ్జెక్ట్ నుండి డీవియేట్ కాకుండా మీరు చూడాలి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: రామారావుగారి టైమ్‌లో సహకార వ్యవస్థ మీద గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌ను వేశారు ముఖ్యమంత్రి అధ్యక్షతన.

శ్రీ జి. కిషన్‌రెడ్డి: మంత్రిగారు డీవియేట్ అవుతున్నారు. ఇదేమి పద్ధతి?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: కూర్చో, నీ ప్రశ్న కాదు కదా, నీకేమిటి బాధ? గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌లో వై. రామకృష్ణుడు గారు, టి. దేవేందర్ గౌడ్ గారు, కె. విద్యాధరరావు గారు, టి. నాగేశ్వరరావు గారు వున్నారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ రికమండేషన్ మీద అప్పటి ముఖ్యమంత్రి ఒక రెవ్యూ మీటింగ్ పెట్టారు. ఈ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ రికమండ్ చేసింది ఏమంటే The Cabinet Sub Committee expressed the view that the three very weak DCCBs - Srikakulam, Vizianagaram and Warangal may have to be considered for winding up. ఇది ఎప్పుడు జరిగింది సర్? 30.04.2004 నాడు జరిగింది. ముఖ్యమంత్రి దగ్గరకు క్యాబినెట్ సబ్ కమిటీ వెళ్లి రిపోర్ట్ సబ్‌మిట్ చేస్తూ ఒక నిర్ణయం తీసుకున్నారు. ఈ స్టేజ్‌లో మాకు సహకార వ్యవస్థను అప్పజెప్పారు. సెక్షన్ 11 క్రింద తీసుకోబడిన 9 డిసిసిబిలలో ఈ మూడు వున్నాయి. మా ప్రభుత్వం వచ్చిన తరువాత రైతుల తరఫున రు. 216 కోట్లు షేర్ క్యాపిటల్ రైతుల తరఫున ప్రభుత్వం కట్టింది to come out from Section 11 . ఈనాడు విజయనగరం డిసిసిబి సెక్షన్ 11 నుండి బయటకు వచ్చి , 35 (ఎ) నుండి బయటకు వచ్చి, ఆర్‌బిఐ యింపోజ్ చేసిన దానినుండి బయటకు వచ్చి ఫంక్షన్ చేస్తున్నది. ఈనాడు వారు చెప్పినట్లు ఆల్ డిసిసిబిస్ అదే పరిస్థితిలో వున్నాయి. కష్టమైనా సరే ఈ ప్రభుత్వం భారతదేశంలో మొట్టమొదటిసారిగా సహకార వ్యవస్థను పటిష్టం చేయడానికి వైద్యనాథన్ కమిటీ సిఫార్సులను క్యాబినెట్ అప్రూవ్ చేసి, ముఖ్యమంత్రి యంఓయు చేసిన ఘనత దేశం మొత్తం మీద మన రాష్ట్రానికే దక్కింది. మెచ్యూర్డ్ డిపాజిట్స్ విషయంలో విజయనగరం జిల్లా గురించి వారు చెప్పింది కరెక్టే. సెక్షన్ 11 ( ఎ) క్రింద ఆర్‌బిఐ యింపోజ్ చేసింది 24.05.2004లో. ఆర్‌బిఐ అండర్ సెక్షన్ 35 ( ఎ) , బిఆర్ యాక్ట్ క్రింద చేసింది. ఈ మధ్య కొంత డిపాజిటర్స్‌కు యిబ్బంది కలిగిన మాట వాస్తవం . తదుపరి ఈ ప్రభుత్వం రు. 38.45 కోట్లు

విజయనగరం సెంట్రల్ బ్యాంక్‌కు సెక్షన్ 11 నుండి బయటకు రావడం కోసం , రిఫైనాన్స్ ఎలిజిబిలిటీ తీసుకురావడం కోసం యిచ్చింది. 26.07.2006 నాడు RBI issued a direction canceling embargo from 26.07.2000 and the Bank is permitted to transact normal business. This is the stage Sir. మాకు నిర్వీర్యమైన పరిస్థితుల్లో ఈ వ్యవస్థను అప్పచెబితే దానికి కావలసిన ఫైనాన్షియల్ సపోర్ట్ యిచ్చి చేయడం జరిగింది. కళా వెంకటరావుగారు పెద్ద మనిషి. వారికి తెలుసో తెలియదో నాకు తెలియదు. దేవేందర్ గౌడ్ గారు కూడా ఆరోజు మీటింగ్‌లో వున్నారు. ఆ రోజు తీసుకున్న డెసిషన్ విజయనగరం బ్యాంక్‌ను వైండప్ చేయాలనేది. అప్పుడు ఈ డిపాజిటర్స్‌ను ఏమి చేయాలనుకున్నారు? ఈరోజు మేము వచ్చిన తరువాత బ్యాంక్ పొజిషన్ కంఫర్టబుల్‌గా వుంది. విజయనగరం బ్యాంక్‌లో డిపాజిట్స్ పొజిషన్ రు. 2700 లక్షలు. దగ్గర దగ్గర రు. 500 లక్షలు మాత్రమే మెచ్యూర్డ్‌గా వున్నాయి. వైద్యనాథన్ కమిటీలో కూడా దగ్గరదగ్గర రు. 50.44 కోట్లు విజయనగరం సెంట్రల్ బ్యాంక్‌కు వస్తుందని ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాము. ఈ అసెంబ్లీలో బిల్ యింట్రడ్యూస్ చేశాము. బిల్ పాస్ చేసుకుంటే ఈ నెలాఖరు లోగా దగ్గర దగ్గర రు. 400 కోట్లు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి వైద్యనాథన్ కమిటీ రిపోర్టు ద్వారా వచ్చే అవకాశం వుంది. అందులో రు. 50 కోట్ల దాకా విజయనగరం బ్యాంకుకు వస్తుంది. విజయనగరం జిల్లాలో వున్న డిపాజిటర్స్ ఎవరు కూడా ఏరకమైన ఆందోళన చెందవలసిన అవసరం లేదని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. So, w e will pay.

శ్రీ కె. కళావెంకటరావు: అధ్యక్షా, మనం నారాయణరావు గారిని గురించి మాట్లాడుకున్నాము. నాకు తెలిసి ఆయన కూల్ చేసే వారు. మంత్రులను గాని, సభ్యులను గాని తన ఛాంబర్‌కు పిలిచి ' ఏమయ్యా చదువుకోని వచ్చావా, లేదా' ? అని అడిగేవారు. మీరు మంత్రిగా వుండి మూడు సంవత్సరాలు అయింది. మీకు ప్రజలు ఎందుకు అధికారం యిచ్చారు? 5 సంవత్సరాల ప్రభుత్వ కాలంలో 60 శాతం అయిపోయింది. ఏమి చేస్తారు వీరు? రేపు ప్రజలకు ఏమి జవాబు చెబుతారు? ఈ విషయం అని కాదు, ఏ విషయంలో అయినా ఏమి జవాబు చెబుతారు? ఏమిటి సర్ యిది? సబ్జెక్ట్ మీద, అడిగిన ప్రశ్నకు సంబంధించి చెప్పమనండి. నేనేమైనా వారిని కవ్వించానా? లేనప్పుడు పాత ప్రభుత్వం, పాత నాయకులను గురించి మాట్లాడే పరిస్థితి ఏమిటి? ఆ మాటకొస్తే గత 60 సంవత్సరాల్లో మీ పరిస్థితి ఏమిటి? ఈ సొసైటీలను భ్రష్టు పట్టించింది ఎవరు? 35 సంవత్సరాల పరిపాలనలో భ్రష్టు పట్టించి, పట్టించి , అందులో చాలామంది మంత్రులుగా వున్నారు. పేరు చెప్పమంటే చెబుతాను. మేము అక్కడ కూర్చున్నప్పుడు 1985లో వచ్చిన పేర్లు యిక్కడ వున్నాయి. అలాగే మీరు యిప్పుడు విజయనగరం జిల్లాను గురించి చెబుతున్నారు. ఎందుకు చెల్లించలేకపోయారు ? అప్పుడు ఎవరున్నారో చెప్పండి. శ్రీకాకుళం జిల్లాలో మీరు ప్రజాప్రతినిధిని పెట్టుకున్నారు. సెక్షన్ 51 ఎంక్వయిరీలో రు. 4 కోట్లు ఏవిధంగా వస్తుందో చెప్పండి? మీరు ప్రజా ప్రతినిధిని పెట్టుకుంటే ఆయన హైస్కూల్‌లో త్రాగి కాలం గడుపుతున్నారు. అటువంటి వ్యక్తులను మీరు పెట్టుకుని ఈవిధంగా వారిని, వీరిని అంటే ఎలా? ఏదైనా వుంటే రాజకీయపరంగా మాట్లాడండి. ఆవిధంగా కవ్విస్తే ఎలా సర్? విజయనగరం జిల్లాలో యిస్తామన్నారు, యివ్వండి. ఎప్పటిలోగా యిస్తారు? శ్రీకాకుళం జిల్లాలో 51 ఎంక్వయిరీ జరిగింది. దానిలో యిప్పటి స్టేజ్ ఏమిటి? అక్కడ కోఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ పెట్టాలని అనుకున్నారు. దానిలో పేదలు రు. 10 చొప్పున డిపాజిట్ చేసింది రు. 45 లక్షలు యింటరెస్ట్‌తో కలిపి రు. 1 కోటి 50 లక్షలు రావాలి. లిక్విడేషన్ అనకాపల్లి కోఆపరేటివ్ రిజిస్ట్రార్ తీసుకున్నారు. ఆ ఎమవుంట్ ఎప్పటిలోగా చెల్లిస్తారు? ఈ రెండు విషయాలు చెప్పవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. సొసైటీస్, బ్యాంక్స్ అన్నీ మూతపడ్డాయి. ఈ డిపాజిట్స్ స్టేట్‌లో ఎక్కడ వున్నా, ఆ డిపాజిట్స్ పెట్టుకున్న వారు విత్ గుడ్ యింటెన్షన్,

ప్రభుత్వ రంగం అనేది మైండ్‌లో వుండి డిపాజిట్ చేశారు. ప్రతి పైసా యిస్తారా? మెచ్యూర్ అయిన డిపాజిట్స్ ఎమవుంట్ ఎంత? ప్రభుత్వం ఎప్పటిలోగా చెల్లిస్తుంది?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, పెద్దలు కళా వెంకట్రావు గారంటే నాకు చాలా గౌరవం వుంది. ఆయన పెద్దమనిషి, అందులో డౌట్ లేదు. వెంకట్రావు గారు ఏమన్నారంటే గత ప్రభుత్వం అయిపోయింది, యిప్పుడు మూడు సంవత్సరాల్లో ఏమి చెబుతారు అన్నారు. మూడు సంవత్సరాల్లో చేసిందే చెప్పాము. వైండప్ చేయాలని నిర్ణయం తీసుకున్న దాన్ని సెక్షన్ 11 (ఎ) బిఆర్ యాక్ట్ క్రింద వున్న దాన్ని రివైవ్ చేసి మరలా రెగ్యులర్ ట్రాన్సాక్షన్స్, రిఫైనాన్స్ ఎలిజిబిలిటీ కోసం ప్రభుత్వం రైతుల తరఫున షేర్ క్యాపిటల్‌గా రు. 38 కోట్లు యిచ్చింది సర్. మేము గర్వంగా చెప్పుకుంటాము చేశాము కనుక.
ఉ.9.00

మీరు వైండప్ చేయాలని నిర్ణయం చేస్తే, అట్లా కాదని అక్కడున్న రైతులకు సహకార వ్యవస్థ రుణాలు ఇవ్వాలని, సేవ చేయాలని రూ.38 కోట్లు లోన్సుగా షేర్ క్యాపిటల్ తరఫున రీఫైనాన్సు ఎలిజిబిలిటీ కోసం ఇచ్చాం. ప్రస్తుతం ఏదైనా తప్పు జరిగితే అడగండి. రాజకీయంగా పోను. సహకార వ్యవస్థలో అందరూ పెద్ద మనుష్యులు ఉన్నారని సర్టిఫై చేయడానికి నేను పుట్టలేదు. అటువంటి వారు లేకపోతే ఈ స్థితికి ఎందుకు వచ్చింది? నేను ఎవరికీ సర్టిఫికెట్ ఇవ్వడం లేదు. ఎక్కడెక్కడైతే ఎవరెవరైతే అవినీతికి పాల్పడ్డారో వారి అందరి మీద యాక్షను తీసుకున్నాం మేము వచ్చినప్పటి నుంచి. ఖచ్చితంగా క్రిమినల్ కేసులు పెట్టాం. ఆస్తులు జప్తు చేశాం. ప్రూవ్ అయితే జైలుకి పంపించాం. వరంగల్ నుంచి కొంత ఇన్ఫర్మేషను ఉంది. జి. కన్నేశ్వరరావు అని ఆప్కాబ్ నుంచి లోన్ ఇవ్వమని పంపితే, కూర్చుని పంచుకున్నారు. వారిని డిస్మిస్ చేసి, క్రిమినల్ యాక్షను తీసుకున్నాం ఫరదర్‌గా. ఆస్తులు జప్తు చేసే పరిస్థితి ఉంది. ఎవరినీ వదలడం లేదు. వదిలే పరిస్థితి లేదు.

శ్రీకాకుళంలో 51 ఎంక్వయిరీ గురించి వెరిఫై చేసి గౌరవ సభ్యులకు సమాచారం ఇస్తాను.

షుగర్ ఫ్యాక్టరీ గురించి అడిగేరు. ప్రైవెటైజ్ చేశారన్నారు. Some dues are there. This will be considered under Prof. Vaidyanathan's Report. అది మరి చేసింది లాస్ట్ గవర్నమెంటులో.

శ్రీ కె. కళా వెంకట రావు : కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఈ ప్రైవేటుది రాక ముందు పెట్టాలని గవర్నమెంటు అనుకుంది. దాని కోసం షేర్ హోల్డర్సు నుంచి షేర్స్ కలెక్టు చేశాము. ఆ అమౌంటుకి కలెక్టరు ఛైర్మన్‌గా శ్రీకాకుళం హెడ్‌క్వార్టర్సులో డిపాజిట్ చేశారు. అది రూ.కోటిన్నర అవుతోంది. దానిని రైతులందరకూ డిస్ట్రిబ్యూట్ చేయాల్సి ఉంది. బ్యాంకులో డబ్బు లేదంటున్నారు. ఎప్పటి లోగా ఇప్పిస్తారు?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : షుగర్ మినిస్టరు గారికి సెపరేట్‌గా క్వశ్చన్ వేస్తే సెపరేట్‌గా సమాధానం వస్తుంది. కోఆపరేటివ్‌లో ఉన్నప్పటికీ కోఆపరేటివ్ యాక్టు కింద రిజిస్ట్రార్ ఉన్నప్పటికీ ఫంక్షనల్ రిజిస్ట్రార్ వేరు.

డిపాజిట్సు కు సంబంధించి నా వద్ద సమాచారం లేదు. తెప్పించుకుని వారికి పంపిస్తాను.

## ఉపాధ్యాయులకు కనీస విద్యార్హతలు

ప్రశ్న నెం. 146(6993)

శ్రీ ఎస్. శైలజానాథ్ (శింగనమల) – గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. ప్రయివేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు కనీస విద్య అర్హతలు కలిగి ఉండాలని ఒక షరతు వున్న విషయం వాస్తవమేనా; అయితే, ఆ వివరాలేమిటి?

ఆ. పాఠశాలల ఖర్చుతో అర్హత లేని అభ్యర్థులకు శిక్షణ నిచ్చే ప్రతిపాదన ఏదైనా వుందా?

**పాఠశాల విద్యా శాఖ మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి) :**

అ. అవునండీ.

ఆ. లేదండీ.

డా.ఎస్. శైలజానాథ్ : అధ్యక్షా, రోజు రోజుకు పాఠశాల విద్య పూర్తిగా ప్రైవేటుగా మారిపోతున్నది మనం గమనిస్తున్నాము. మంత్రి గారు అర్హతల గురించి అడిగితే అవునండి అని సమాధానం చెప్పారు. అధ్యక్షా, నాకు తెలిసి ఈ రోజున చాలా ప్రైవేటు స్కూల్సులో మెజారిటీ స్కూల్సు కనీస విద్యార్హతలు లేని టీచర్సుతో పని చేస్తున్నాయి. టీచింగ్ అనేది ఒక స్కిల్. అది ఒక శాస్త్రం. దానిలో చిన్న పిల్లల మనస్తత్వం, స్కూలు అడ్మినిస్ట్రేషను గురించి ఉంటాయి. అంతే కాకుండా డిఫరెంట్ మోడ్సులో, మెథడ్సులో నైపుణ్యం కలిగి, చిన్నపిల్లలకు చదువు చెప్పాలి. పదవ తరగతి పాసైన, ఇంటర్మీడియెట్ ఫెయిల్ అయినవాళ్లు ఈ రోజు చదువు చెప్పే పరిస్థితి ఉన్న మాట వాస్తవం అని మంత్రి గారు గమనించాలి.

రాష్ట్రం మొత్తం మీద ఎన్ని ప్రైవేటు పాఠశాలలున్నాయి? వాటిలో అర్హత లేని టీచర్సు ఎంతమంది ఉన్నారో మంత్రి గారు తెలియజేస్తే పరిస్థితి అర్థం అవుతుంది. అంతేకాకుండా భావి భారత పౌరులను తయారు చేసే ఇనిస్టిట్యూట్స్ ఈ విధంగా అర్హత లేని వారి చేతులలో విద్యార్థులను పెట్టడం వల్ల భవిష్యత్తులో వారు మంచి పౌరులుగా తయారు కాలేని పరిస్థితి ఉందని గమనించాలి. సరైన శిక్షణ లేకపోవడం వల్ల అనేక మానసిక రుగ్మతలకు లోనై విద్యార్థులు రకరకాల అన్యాయాలకు గురి అవుతున్నారని గమనించాలి. ఈ ప్రశ్న ఎందుకు వచ్చిందంటే, సంవత్సరానికి ఒక లక్ష రూపాయల దాకా ఫీజులు కట్టించుకునే హైస్కూల్సు, ప్రాథమిక పాఠశాలలు ఈ నగరంలో ఉన్నాయి. రూ.50 వేలు కనీసం తీసుకునే స్కూల్సు అనేకం ఉన్నాయి. మొత్తం విద్య వ్యాపారంగా మారిపోయి, విద్య ఒక కమోడిటీ అయితే, కన్స్యూమర్‌కి న్యాయం చేయాల్సిన, నాణ్యమైన సర్వీసు అందించాల్సిన బాధ్యత పాఠశాలల మీద ఉంటుంది. దానిని పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంటుంది. ఎన్ని స్కూల్సులో ఎంతమంది అర్హత లేని వారు పని చేస్తున్నారు? వారికి అర్హత కలిగించే విధంగా ప్రభుత్వం వద్ద నిర్దిష్టమైన ప్రణాళిక ఏదైనా ఉందా?

డా. శ్రీమతి జి. కుతూహలమ్మ (వేపంజరి) : అధ్యక్షా, ఈ ప్రైవేటు పాఠశాలల్లో ఎక్కువగా బలహీన వర్గాలకు చెందిన మహిళలు తక్కువ జీతాలకు పని చేస్తున్నారు. అటువంటి నిరుద్యోగ యువతీయువకులకు ప్రత్యేకంగా ప్రభుత్వ ఖర్చుతో లేదా ప్రైవేటు స్కూల్సు యాజమాన్యం స్వంత ఖర్చుతో వారికి శిక్షణ నిప్పిస్తే బాగుంటుందని నా ప్రతిపాదన. దీనికి స్పందించాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : గౌరవ సభ్యులు చెప్పినదానితో నేను కూడా ఏకీభవిస్తున్నాను అధ్యక్షా. ఎందుకంటే స్కూల్సులో పని చేసే వారు తప్పనిసరిగా ట్రైనింగు పొంది వుండాలని రూల్సులో ఉంది. ఆంధ్రప్రదేశ్ సమగ్ర విద్యా నియమావళి,1966లోని 50వ నియమం ప్రకారం రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ శిక్షణ సర్టిఫికెట్ తప్పనిసరిగా కలిగి వుండాలి. అట్లాగే, 74వ నియమం ప్రకారం రాష్ట్రంలోని అన్ని ఉన్నత పాఠాశాలలకు హెడ్మాష్టరు కాలేజీ స్థాయి ఉపాధ్యాయ శిక్షణ సర్టిఫికెట్, బిఎడ్ కలిగి ఉండాలి. అలాగే 345వ నిబంధన ప్రకారం 9 నుంచి 10వ తరగతి వరకూ బోధించే ఉపాధ్యాయులు కాలేజీ స్థాయి ఉపాధ్యాయ శిక్షణ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. 8, అంతకంటే తక్కువ తరగతులకు బోధించే ఉపాధ్యాయులు సెకండరీ లేదా సీనియర్ బేసిక్ గ్రేడ్ శిక్షణ సర్టిఫికెట్ కలిగి ఉండాలి. జూనియర్ బేసిక్ గ్రేడ్ ఉపాధ్యాయ శిక్షణ సర్టిఫికెట్ కలిగిన ఉపాధ్యాయులను 1 నుంచి 4వ తరగతి వరకూ బోధించడం కొరకు నియమించడం జరుగుతోంది. నర్సరీ, మాంటిసోరి, కిండర్‌గార్టెన్‌కు సెకండరీ గ్రేడ్ స్కూల్ లీవింగ్ సర్టిఫికెట్ పరీక్షలో ఉత్తీర్ణత పొందిన వారిని నియమించడం జరుగుతోంది.

తప్పనిసరిగా ఉపాధ్యాయులు ప్రభుత్వం తెలిపిన విద్యార్హతలను కలిగి ఉండాలని, అది ప్రైవేటు స్కూలు కావచ్చు, ఏ స్కూలు అయినా కావచ్చు. ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు అవసరమైన విద్యార్హతలు కలిగి ఉండని పక్షంలో వారు స్వంత ఖర్చుతో ఉపాధ్యాయ శిక్షణ కోర్సు చేయాల్సి ఉంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అలాగే క్వాలిఫైడ్ టీచర్సు ఎంతమంది ఉన్నారని గౌరవ సభ్యులు అడిగేరు. ఈ రోజు లెక్క ప్రకారం 23 జిల్లాలలో 15,974 పాఠశాలల్లో 1,22,339 మంది క్వాలిఫైడ్ టీచర్సు పని చేస్తున్నారు. అంతేకాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్ణయించిన అర్హతలే ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకానికి కూడా వర్తిస్తాయి. ఈ రోజు రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలల్లో అన్‌ట్రెయిన్డ్ టీచర్సు వివరాలను వెబ్‌సైటు ద్వారా సేకరించడం జరుగుతోంది. వివరాలు అందుకుని, నిబంధనలకు వ్యతిరేకంగా పని చేస్తున్న అన్‌ట్రెయిన్డ్ టీచర్సు పాఠశాలల యాజమాన్యాలపై తగు చర్య తీసుకోవడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 9 .10

అలాగే ట్రైన్డ్ టీచర్స్ ఉన్న పాఠశాలకు ప్రభుత్వం గుర్తింపు ఇచ్చే విషయాన్ని కూడా కూలంకషంగా పరిశీలిస్తున్నామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను . ఈ రోజు రాష్ట్రంలో విద్యార్హతలు ఉండి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు చాలామంది ఉన్నారు . ప్రైవేటు విద్యాసంస్థలనుద్దేశించి శిక్షణ పొందిన ఉపాధ్యాయులను నియామకాలు చేయాలని కోరుతూ వారికి నోటీససులు ఇచ్చాము . ఇప్పటికే పనిచేస్తున్న శిక్షణ లేని వారికి శిక్షణ ఇప్పించే విషయాన్ని ఎన్‌సిటిని సంప్రదించి ఒక నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉందని మీద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

శ్రీ జి . దేముడు (చింతపల్లి) ః అధ్యక్షా, ప్రాథామిక విద్యకు సంబంధించి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు లేకపోవడమనే సమస్య ఈ సభలొ చాలామందికి తెలుసు . ఎందుకంటే మెథడాలజీ, సైకాలజీకి సంబంధించిన విషయం , బోధన సక్రమంగా ఉండాలంటే తప్పకుండా శిక్షణ పొంది ఉండాలి . మన రాష్ట్రంలో కొన్ని వర్గాల పిల్లలు ఒకొక్క రకమైన తెలివితేటలు కలిగివుంటారు . ఎస్‌సి, ఎస్‌టిలకు ఒక రకంగా ఉంటే, వృత్తివిద్యలు చేసుకునే వారికి ఒకరకంగా, ఉద్యోగాలు చేసుకునే వారి వర్గానికి మరొకరకంగా ఉన్నత వర్గాల పిల్లల మానసిక స్థితిగతులు వేరు వేరుగా ఉంటాయి . అది ఏరియా, అక్కడి పరిస్థితులు, ఏ వర్గం నుండి వచ్చారు, ఏ ఏరియాలో స్కూలు ఉంది అనే విషయాలు శిక్షణ పొందిన టీచర్లు మాత్రమే ఆలోచిస్తారు . ప్రాథమిక స్థాయి నుండి సరైన ఉపాధ్యాయులు పాఠాలు చెబితే సరైన విధంగా ఉన్నత విద్యలు కూడా అభ్యసించి మంచి భవిష్యత్తు ఏర్పరచుకోడానికి అవకాశం ఉంటుంది . కానీ ప్రైవేటు స్కూల్స్‌లో నిరుద్యోగులను తీసుకోవడం వలన ట్రైనింగ్ లేని 10 తరగతి, ఇంటర్‌మీడియట్ వారిని తీసుకుని వచ్చి చెప్పిస్తున్నారు . అక్కడ స్కూల్‌లో వారు ఏ వర్గానికి చెందిన వారో తెలుసుకోకుండా పాఠాలు చెప్పడం వలన విద్యార్థిపైన వొత్తిడి తెచ్చి బలవంతంగా చదవించడం వలన మానసికంగా చాలామంది పిల్లలు ఇబ్బంది పడుతున్నారు . మీద్వారా ప్రభుత్వాన్ని కోరేది ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ, బిసిలకు సంబంధించిన నిరుద్యోగులు ఉంటే, అక్కడి పరిస్థితులను బట్టి తీసుకోవచ్చు . అలాంటి వారికి తక్షణమే ప్రభుత్వం స్పందించి, ఆ విద్యాసంస్థల ద్వారా సమాచారం తీసుకుని, మెథడాలజీ, సైకాలజీ ట్రైనింగ్ ఇచ్చి పాఠాన్ని బోధించేవిధంగా చేస్తే ప్రాథమిక విద్యా ప్రమాణాలు పెరగడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను .

శ్రీ జి . కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ఈ రోజు టీచర్లు, విద్యార్థుల నిష్పత్తి ఏ విధంగా ఉంది ? రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని లక్షల మంది విద్యార్థులు హైస్కూలు విద్యను అభ్యసిస్తున్నారు ? ఆ నిష్పత్తిలో టీచర్లకు సంబంధించి శిక్షణా సంస్థలు ఎస్‌జిబిటి, బిఇడి ఉన్నాయా ? లేనప్పుడు ఏ విధంగా ట్రైనింగ్ సంస్థలు పెంచుకుని సరైన నిష్పత్తిలో శిక్షణ పొందిన టీచర్లను తయారు చేసుకుంటాము ? బిఇడి చదవడం కోసం ఒక్కొక్క స్టూడెంట్ రు . 2 నుండి 5 లక్షల వరకు కట్టి నిరుద్యోగులు బిఇడి చదువుకునే పరిస్థితి ఏర్పడుతుంది . ప్రభుత్వపరంగా ఈ కాలేజ్‌లు ఏర్పాటు చేయలేకపోతున్నారు . అందువలన ఈ నిష్పత్తికి అనుగుణంగా శిక్షణాసంస్థలను ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందా ? మీరు చదువు చెప్పవద్దు, స్కూలు ఓపెన్ చేయవద్దు, క్వాలిఫికేషన్ లేని టీచర్లు ఉండవద్దు అంటే ఏ విధంగా విద్యార్థులు చదువుకుంటారు అని అడుగుతున్నాను .

డా. ఎస్ . శైలజానాథ్ ః అధ్యక్షా, స్పెసిఫిక్‌గా , విద్యాశాఖ ప్రైవేటు విద్యపట్ల ప్రేమ చూపిస్తున్నారు అని నా ఆరోపణ . నిన్న కూడా ప్రశ్న అడిగినప్పుడు కొన్ని స్కూల్స్‌కు వెసులుబాటు ఇచ్చాము అన్నారు . ప్రైవేటు స్కూల్స్‌లో టీచర్లకు కనీస జీతం ఇచ్చే పరిస్థితి లేదు . దీనిని దృష్టిలొ పెట్టుకుని , గవర్నమెంట్ బహుశా తక్కువ జీతాలు ఇవ్వవచ్చు అని ఈ10వ తరగతి, ఇంటర్‌మీడియట్ వారిని ప్రోత్సహిస్తున్నారా ? దయచేసి స్పష్టంగా చెప్పాలి . ఆ విధంగా పనిచేస్తున్న అన్‌క్వాలిఫైడ్ టీచర్లను ఆయా పాఠశాలల సౌజన్యంతో ప్రభుత్వం బాధ్యత తీసుకుని క్వాలిఫైడ్ టీచర్లుగా మార్చి భావిభారత పౌరులకు సరైన విద్య గరిపేవిధంగా చర్యలు ఎప్పటిలోగా తీసుకుంటారు ? వెబ్‌సైట్‌లో పెట్టామని చెబుతున్నారు . ఇది దొంగలకు తాళం ఇచ్చినట్లే అవుతుంది . వెబ్‌సైట్లో ఐచ్ఛికంగా పెట్టండి అని చెప్పేది

ఎప్పటికీ పూర్తికాని ప్రక్రియగా ఉంటుంది కాబటి అందుకు సంబంధించి స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను .

శ్రీమతి ఎన్ . రాజ్యలక్ష్మి : అధ్యక్షా, వెబ్‌సైట్‌లో వివరాలు పెట్టండి అని కాదు . వెబ్‌సైట్‌లో ఉండే వివరాలు తీసుకుని సభ ముందుంచుతున్నాను . క్వాలిఫై అయిన వారి లిస్ట్ నా దగ్గర వుంది . క్వాలిఫికేషన్ లేనివారి వివరాలు త్వరలో తెప్పించుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము . ప్రైవేటు స్కూల్సన్నింటికీ నోటీసులు ఇచ్చాము . తప్పనిసరిగా ట్రైన్డ్ టీచర్స్‌ను నియమించాలని సూచనలు ఇవ్వడం జరిగింది . ట్రైనింగ్ కాకపోతే వారికి ఇప్పించే ఏర్పాటు ప్రైవేటు సంస్థలే బాధత వహించాలని చెప్పడం జరిగింది . నిష్పత్తి గురించి అడిగారు . 1 :32 32 గా ఈ రోజు విద్యార్థులు ఉన్నారు , 1 :40 ఉండాలి కానీ 1:32గా మెయిన్‌టెయిన్ చేస్తున్నము . బిఇడి కాలేజ్‌ల గురించి కిషన్ రెడ్డిగారు మాట్లాడుతూ, ట్రైనింగ్ ఇచ్చేదానికి సరిపడా ప్రభుత్వ కాలేజ్‌లు లేవు కాబట్టి దాని విషయమై ఏమన్నా చర్యలు తీసుకుంటారా అని అడిగారు . బిఇడి కాలేజ్‌లు ప్రస్తుతం 343 ఉన్నాయి . ఈ సంవత్సరం ఎన్‌సిటిఇ మరికొన్ని కాలేజ్‌లు మంజూరు ఇస్తున్నారు . వాటిలో ట్రైనింగ్ అయిన తరువాత చాలామంది టీచర్లు లభ్యం అయే అవకాశం ఉంది . 98 డిఎస్‌సి గానీ, తరువాత జరిగిన డిఎస్‌సిలో ట్రైనింగ్ కాబడి స్వంతగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటున్నవారు అందుబాటులో వున్నారు . వారి సేవలు వినియోగించుకోవాలని పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీచేశాము . ఇంకా ఏదన్నా స్ట్రీంలైన్ చేయడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను .

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు టెయిల్ పాండ్ నిర్మాణం

ప్రశ్న నెం.158(7409 )

Sri K. Nagesh (Alair), Kommuri Prathap Reddy (Cheriyal), E. Rajender (Kamalapur), C. Laxma Reddy (Narsampet), T. Harish Rao (Siddipet) and T. Padma Rao - Will the Minister for Information and Public Relations, Energy and Coal be pleased to state:

a) whether the construction of tail pond has been completed along with the Nagarjuna Sagar Project?
b) if not, the reasons therefor;

c) the details of Hydro Electricity being generated from Main Project, Right Canal and Left Canal of Nagarjuna Sagar Project;
d) the annual deficit in power generation and the extent of loss of ayacut due to the non- completion of the construction of the Tail Pond; and
e) the steps to be taken in the matter.

**MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS (SRI MOHD. SHABIR ALI):**

a) No, Sir.
b) The project was not taken up along with Nagarjunasagar Project. The Environmental Clearance from Ministry of Environment & Forests (MoE&F) for Nagarjunasagar Tail Poind Dam was received on f14.6.2001. Subsequently, the Government and APGENCO have decided to take up the project during August, 2004.
c) Details of Hydro Electricity generated so far (31.01.2007) is as follows:

1. Main Power House (810 Mega Watts) - 54278 Million units

| | | |
|---|---|---|
| 2. Right canal Power House (90 MW) | - | 3696 Million units |
| 3. Left Canal Power House (60 MW) | - | 1030 Million units |

d) Nagarjunasagar Tail Pond Dam is mainly to facilitate operation of Nagarjunasagar main power house reversible units in the pump mode by using this Tail Pond Dam as down stream reservoir. In addition to this, a 2x25 Mega Watts (50 Mega Watts) Power House has been envisaged along with Tail Pond Dam. Due to this 227 Million units of energy will be generated annually. There is no ayacut contemplated under this project. 1.04 TMC of water can be pumped back into Nagarjunasagar reservoir in a period of 8 hours which can generate 500 Mega Watts of power by Nagarjunasagar power house during peak hours.

e) The project works have been taken up and are in full swing and scheduled to be completed by November, 2008.

ఉ.9.20

శ్రీ కె.నగేష్‌ః అధ్యక్షా, మంత్రి గారి సమాధానం చాలా బాధ కలిగిస్తోంది. ఎందుకంటే, టెయిల్ పాండ్ నిర్మాణానికి 1976 లోనే కేంద్ర జల సంఘం అనుమతినిచ్చింది. 1984లో పర్యావరణ అనుమతి వచ్చింది. మన ప్రభుత్వం అందజేసిన ఆంధ్రప్రదేశ్ జలదర్శిని పుస్తకం పేజ్157 లో ఈ వివరాలు చాలా స్పష్టంగా పేర్కొనబడి వున్నాయి. మేము అడిగేది ఒక్కటే. 1994లో రు.351 కోట్లు అలాట్ చేసారని చెప్పారు. అటువంటి దాని గురించి మంత్రి గారి జవాబులో పర్యావరణ అనుమతి 2001లో రావడం వల్ల 2004లో ప్రారంభించామని చెప్పారు. ఇందుకు మంత్రి గారు బాధ్యత వహించవలసిన అవసరం వుంది.

మేము అడిగింది, నాగార్జునసాగర్ మెయిన్ పంప్ హౌజ్ ద్వారా వదిలే నీటి ద్వారా 1.04 టి.ఎం.సి.ల కెపాసిటీ కలిగిన టెయిల్‌పాండ్ ద్వారా రివర్సబుల్ టర్బయిన్ల ద్వారా నాగార్జునసాగర్ నీరు రివర్స్‌లో తీసుకుని వచ్చి, దాని ద్వారా కంటిన్యువస్‌గా పవర్ జనరేషన్ చేసినట్లయితే లాభం జరిగి వుండేదని ప్రశ్న అడిగాము. ఉపవాసమంటే, భగవంతుని 24 గంటలూ జపం చేస్తే అది ఉపవాసమవుతుంది. అంతే కాని, తిండి తినకుండా మిగతా అన్ని పనులూ చేసుకుంటూ పోతే అది ఉపవాసం కాదు కదా. మనవారి పరిస్థితి ఆ విధంగా వుంది.

సకాలంలో టెయిల్‌పాండ్ నిర్మాణం చేసి వున్నట్లయితే మనకు ఎంత నీరు వచ్చి వుండేది, ఆ నీటి ద్వారా ఎంత ఆయకట్టు మనకు పెరిగేది, ఆ నీటి ద్వారా నాగార్జునసాగర్ మెయిన్ పంప్ హౌజ్ ద్వారా మనం కరెంట్ తయారు చేసినట్లయితే ఎన్ని మెగావాట్లు, మిలియన్ యూనిట్ల కరెంటు ఉత్పత్తి అయ్యేది, దాని ద్వారా తెలంగాణా రైతాంగానికి, బోర్ల మీద ఆధారపడిన వ్యవసాయదారులకు ఎంత కరెంటును ఇవ్వగలిగేవారము, రైతుల ఆత్మహత్యలను ఆపగలిగేవారం, వలసలను ఆపగలిగేవారం అనేదానికి ఈ ప్రశ్న వేసాము తప్ప మరొకటి కాదు. రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం 1.04 టి.ఎం.సి.ల నీటిని 1.65 టి.ఎం.సి.లకు పెంచి, దుమ్ముగూడెం ద్వారా నీరు తీసుకొచ్చి ఇక్కడ డెల్టాకు నీరు ఇవ్వడానికి ఉద్దేశించిన ప్రాజక్ట్‌గానే భావించవలసి వస్తోంది. ఇది తెలంగాణాకు అన్యాయం కలుగజేసే ప్రాజక్ట్.

ప్రభుత్వం చెప్పిన కారణాలు పూర్తిగా తప్పు. విద్యుదుత్పాదన పేరుతో నాగార్జున సాగర్ నీటిని దిగువ నదులలోకి వదిలిపెట్టడం ద్వారా, కృష్ణా డెల్టా రైతాంగం యొక్క ప్రయోజనాలను కాపాడడం కోసం పెట్టారు. నాగార్జునసాగర్ ఆయకట్టు అంటే నల్గొండ, ఖమ్మం జిల్లాలే కాదు. కృష్ణా, ప్రకాశం, గుంటూరు, వెస్ట్ గొదావరి – ఈ 4 జిల్లాలకు నష్టం జరిగిందని చెప్పడమే మా ప్రధాన ఉద్దేశ్యం. అదే విధంగా పర్యావరణ అనుమతిని

గురించి చెబుతున్నారు. మరి పర్యావరణ అనుమతి పోలవరం ప్రాజక్ట్‌కు వచ్చిందా ? పులిచింతల ప్రాజక్ట్‌కు వచ్చిందా ? పోతిరెడ్డిపాడు ప్రాజక్ట్‌కు వచ్చిందా ? 30 సంవత్సరాల క్రితం కేంద్ర జల సంఘం అనుమతి ఇచ్చిన తరువాత కూడా ఇప్పటి వరకూ పనులు చేపట్టకపోవడం వల్ల ఇక్కడ తెలంగాణా రైతాంగం నష్టపోయారని చెప్పడం నా బాధ్యత.

పోలవరం ప్రాజక్ట్‌కు ఇటువంటి అనుమతులు ఏమీ లేకుండానే ఆఘమేఘాల మీద వేలాది కోట్ల రూపాయలు ఎందుకు ఖర్చుపెడుతున్నారు ? దీనికి రు.350, రు.400 కోట్ల రూపాయలు ఎందుకు ఖర్చు పెట్టలేకపోయారో మంత్రిగారు సమాధానం చెప్పవలసిన అవసరం వుంది. కృష్ణా డెల్టాకు బచావత్ అవార్డు కేటాయించిన నీరు151.2 టి.ఎం.సి.లు. గత వాటర్ ఇయర్స్‌ను చూసుకుంటే, 1987-88 నుంచి 2000-01 వరకూ 15 సంవత్సరాల సగటు వార్షిక నీటి ప్రవాహాన్ని పరిశీలిస్తే, నాగార్జునసాగర్ విద్యుత్ కేంద్రం నుంచి విడుదలైన నీరు 376.3 టి.ఎం.సి.లు అయితే ప్రకాశం బ్యారేజ్ వరకూ వున్న పరీవాహక ప్రాంతంలో, అంటే, మూసీ, మున్నేరు, పాలేరు నదుల నుంచి ప్రవహించిన నీరు 191.2 టి.ఎం.సి.లు. అదే విధంగా మిగతా సోర్సుల ద్వారా వచ్చే నీరు, ఈ రెండింటినీ కలుపుకున్నట్లయితే 893.4 టి.ఎం.సి.ల నీరు ప్రకాశం బ్యారేజ్ నుంచి క్రిందకు పోయేవి.

కాని కృష్ణా డెల్టాకు కాల్వల ద్వారా 226.36 టి.ఎం.సి.ల నీటిని ఇచ్చారు. అంటే మొత్తం 893.40 టి.ఎం.సి.ల నీటి నుంచి కాల్వల ద్వారా కృష్ణా డెల్టాకు ఇచ్చే నీటిని తీసివేసినట్లయితే 626.4 టి.ఎం.సి.ల నీరు సముద్రంలో కలసిపోతున్నాయి. ఒకవేళ టెయిల్‌పాండ్ నిర్మాణానికి కనుక 1976 లోనే చురుకైన ప్రయత్నాలు చేసి వున్నట్లయితే 376 టి.ఎం.సి.ల నీరు నాగార్జునసాగర్ ప్రాజక్ట్‌లో వుండేవి, నాగార్జున సాగర్ ఆయకట్టకు అవి ఉపయోగపడి వుండేవి. ఈ 376 టి.ఎం.సి.ల నీరు ఒకవేళ వరి పంటకు ఇచ్చి నట్లయితే ఒక టి.ఎం.సి. 6500 ఎకరాలకు ఇచ్చినట్లుగా లెక్క వేసుకున్నప్పటికీ, 26 లక్షల ఎకరాల వరి పంటకు నీరు వచ్చి వుండేది. ఆరు తడి పంటలకు ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం చూసుకున్నట్లయితే దాదాపు 37 లక్షల ఎకరాలకు లాభం చేకూరి వుండేది. 30 సంవత్సరాల క్రితం టెయిల్‌పాండ్ నిర్మాణం జరిగి వున్నట్లయితే 37 లక్షల ఎకరాల వరి పంటకు ప్రయోజనం చేకూరి వుండేది.

ఒక టి.ఎం.సి. నీటిని 300 అడుగులలో కరెంటు ఉత్పత్తి చేసినట్లయితే దాదాపు 220 మె.వా. విద్యుదుత్పత్తి వస్తుంది. అదే విధంగా 408 మిలియన్ యూనిట్ల చొప్పున 365 రోజులు లెక్క వేసుకున్నట్లయితే, 1752 మిలియన్ యూనిట్ల కరెంటు ఉత్పత్తి అవ్వాల్సి వుండేదని భావించాలి. దీనివల్ల విద్యుత్‌ను కొనవలసిన అవసరం ప్రభుత్వానికి వచ్చేది కాదు. అదే విధంగా తెలంగాణా రైతాంగానికి పూర్తి స్థాయిలో ఉపయోగపడేది. టెయిల్‌పాండ్‌ను అప్పుడు నిర్మించకపోవడం వల్ల తెలంగాణాకు నష్టం జరిగింది, ఇప్పుడు నిర్మిస్తుండడం వల్ల నష్టం జరుగుతోంది. బచావత్ అవార్డ్ మే, 2002కు అయిపోయింది.

మంత్రి గారు తెలంగాణా వారే అయినప్పటికీ అధికారులు తెలంగాణావారు లేకపోవడం వల్లనే వాస్తవాలు తెలియడం లేదు, కాబట్టి టెయిల్‌పాండ్ నిర్మాణాన్ని చేపట్టి స్పష్టమైన పద్ధతుల ద్వారా త్వరగా దాని నిర్మాణాన్ని పూర్తి చేసి, తెలంగాణా ప్రాంతానికి, మరీ ముఖ్యంగా నల్గొండ జిల్లా వారికి న్యాయం చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్ షబ్బీర్ అలీ ః  అధ్యక్షా, గౌర వ సభ్యులు నగేష్ గారు టెయిల్‌పాండ్ గురించి చెప్పారు. వారు చెప్పిన విషయాలలో కొన్ని వాస్తవాలు వున్నాయి.  ఈ ప్రాజక్ట్‌కు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ 22-11-1994 నాడు క్లియరెన్సు ఇచ్చింది.  దాని తరువాత 2001లో ఫారెస్ట్ క్లియరెన్స్ వచ్చింది.  ఈ 2 సందర్భాలలోనూ కూడా తెలుగుదేశం ప్రభుత్వమే వున్నది.  కాంగ్రెస్ ప్రభుత్వం 2004 మే నెలలో అధికారంలోకి రాగానే వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక హిస్టారికల్ డెసిషన్ తీసుకుని, హైడ్రో ప్రాజక్టులు కాని, థర్మల్ ప్రాజక్ట్‌లు కాని, గ్యాస్ బేస్డ్ ప్రాజక్ట్‌లు కాని అవన్నీ ప్రైవేటుపరం కాకుండా ప్రభుత్వం తరఫున జెన్‌కో ద్వారానే చేయాలని ఒక మంచి నిర్ణయం తీసుకున్నందువల్ల ఈ ప్రాజక్ట్‌కు, ఈ ప్రభుత్వం రాగానే 3 నెలల్లో రు.464 కోట్లతో బి.ఎఫ్.సి. వారితో లోన్ టై అప్ చేసుకుని పనులు ప్రారంభించినందువల్ల రాబోయే సంవత్సరంలో 50 మె.వా. పవర్ మనకు రాబోతోంది.  ఇందువల్ల 1.04 టి.ఎం.సి. ల వాటర్ రివర్స్ పంప్ చేసుకున్న తరువాత పీక్ అవర్‌లో దానితో పవర్‌ను జనరేట్ చేసుకోవాలి.  కాబట్టి గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన విషయం వాస్తవమే కాని, కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే, వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో తీసుకున్న నిర్ణయాన్ని బట్టి కేవలం 3 మాసాలలో మొదలు పెట్టాము.  వచ్చే సంవత్సరం దానిని పూర్తి చేసి అదనపు ఉత్పత్తిని చేయడం జరుగుతుంది.  దానికీ, టెయిల్‌పాండ్‌కూ, ఇరిగేషన్‌కూ సంబంధం లేదు. 1971లో డిజైన్ చేసినపుడు కాని, 1994లో అనుమతులు ఇచ్చినపుడు కాని, ఆ వాటర్‌ను బ్యాక్‌కు తీసుకుపోవాలి కాని, ఇరిగేషన్‌కు సంబంధం లేదు.

శ్రీ జె.రంగారెడ్డి (మిర్యాలగూడ) ః  అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజక్ట్ ఓన్లీ ఇరిగేషన్ ప్రాజక్ట్.  ఆ ఇరిగేషన్ ప్రాజక్ట్ పైన పవర్ ప్రాజక్ట్ నిర్మాణం చేసేటపుడు ఆనాడు రైతాంగానికి కాని, మొత్తం ప్రజలకందరికీ కాని చెప్పింది ఏమిటంటే, ఈ పవర్ ప్రాజక్ట్ వల్ల ఒక చుక్క కూడా వాటర్ వేస్ట్ కాకుండా, దీని ద్వారా వచ్చే వాటర్‌ను రివర్సబుల్ టర్బయిన్స్ ద్వారా మళ్లీ డ్యామ్‌లోకి తీసుకొస్తామని చెప్పడం జరిగింది.
ఉ.9.30

కానీ, పర్యావరణ అనుమతి రాకముందే ఆ ప్రాజెక్ట్ పనులు చాలా త్వరగా  జరిగాయి.  2001లో అనుమతి వచ్చినా కూడా  గత సంవత్సరం గౌరవ ముఖ్యమంత్రిగారు  నాగార్జునసాగర్‌లో  శంఖుస్థాపన చేయడం జరిగింది.  ఇప్పటికే కొన్ని సంవత్సరాల నుండి  ఎక్కువగా నీరంతా  వృధాగా సముద్రంలో కలపడం జరిగింది.  ఆ పనులు త్వరగా జరగడం లేదు.  రెండవ అన్యాయం ఏమంటే, జెన్కో వారికి నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ అంతా అప్పచెప్పారు.  వారు ఇష్టం వచ్చినట్లు  నిర్ణయాలు తీసుకొని అవసరం  లేనప్పుడు నీరు తీసుకొని ఆ పవర్ పేరుతో నీటినంతా సముద్రంపాలు చేస్తున్నారు.  అడ్మినిస్ట్రేషన్‌కి సంబంధించి ఆఫీస్ కూడా  మాచెర్ల వైపు పెట్టుకున్నారు. అసలు నల్గొండ జిల్లాలోని  చెలకుర్తి నియోజకవర్గంలో  ఉండాలి. మా జిల్లా వారికి పనులు చేసుకునేందుకు అవకాశం ఉండేది.  పనులు కూడా చాలా త్వరగా జరగడం లేదు. టెయిల్‌పాండ్  ప్రాజెక్ట్  త్వరగా నిర్మాణం జరగాలని  మా జిల్లాలో అనేక పోరాటాలు చేశాము.  నా ప్రశ్న తమ ద్వారా సూటిగా మంత్రిగారికి తెలియచేసేదేమంటే, జెన్కోవారి చేతుల్లో వాటర్ మేనేజ్‌మెంట్ ఉండరాదు. టెయిల్‌పాండ్ ప్రాజెక్ట్ పనుల నిర్మాణం త్వరగా జరగాలి.అక్కడ పనులు మొక్కుబడిగా జరుగుతున్నాయి.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (నందిగామ)ః  శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పనుల మీద సవివరమైన చర్చ జరగాలి.  నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్  దగ్గర కృష్ణా జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు సాగర్

ఆయకట్టు క్రింద నీరు రావడం లేదు. ఇటువంటి పరిస్థితిలో పోతిరెడ్డిపాడు, శ్రీశైలం ప్రాజెక్ట్, నాగార్జునసాగర్ ఈ మూడు ప్రాజెక్ట్‌ల మీద వివరంగా చర్చ జరపాలి. కర్ణాటక, మహారాష్ట్రలు 350 టి.యం.సి.,పైన అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారు. మన ప్రభుత్వం నిద్ర పోతోంది. కొత్త ట్రిబ్యునల్ ముందు ఇవన్నీ వాదించి నిర్మాణాలు నిలుపుదల చేయకుండా ఎక్కడపడితే అక్కడ క్రింద ఆయకట్టు దెబ్బ తింటూ ఉంటే ప్రభుత్వం గుడ్లు అప్పగించి చూస్తోంది. దీని మీద సవివరమైన చర్చ జరపాలి.

డా. కె. నగేష్: టెయిల్ పాండ్ ద్వారా నీరు తీసుకువచ్చి నాగార్జునసాగర్‌లో పెట్టి డెడ్ స్టోరేజ్ రాకుండా,కంటిన్యుస్‌గా, నిండుగా ఉండి ఆయకట్టుకు ఉపయోగపడేలా చేయాలి.ఇందులో టెయిల్ పాండ్ నిర్మాణం ఎంత పర్సంటేజ్ పనులు అయ్యాయి. పోలవరం వద్ద ఎంత పర్సంటేజ్ వేశారు. పులిచింతల వద్ద ఎంత పర్సంటేజ్ అయింది. పోతిరెడ్డిపాడు వద్ద ఎంత పర్సంటేజ్ వర్క్స్ అయ్యాయి. ఎందుకు అధికారులు అక్కడ పనులు చేయడం లేదు. నాగర్జునసాగర్‌కి సంబంధించి టెయిల్ పాండ్ అయితే, గుంటూరు జిల్లాలో ఆఫీస్ లేదు. ఈ విషయంలో డైవర్షన్ ఎందుకు వస్తోంది? టెయిల్‌పాండ్ నుండి వచ్చే నీరు ద్వారా నాగార్జునసాగర్ నిండుగా ఉంటే, డెడ్ స్టోరేజ్ రాకుండా, నిండుగా నాగార్జునసాగర్ ఉంటే, శ్రీశైలం నుండి నీరు రావలసిన అవసరం లేదు. జూరాల ప్రాజెక్ట్‌లో నీరు నిండుగా ఉంటాయి. 17 టియంసి వరకూ నీరు స్టోరేజ్‌కి అవకాశం ఉంది . ఇది కాకుండా, దుమ్ముగూడెం నుండి డైవర్షన్ తీసుకువచ్చి కృష్ణా డెల్టాకి నీరు వదిలేసి పోతిరెడ్డిపాడు నుండి రాయలసీమకి నీరు తీసుకువెళితే, నల్గొండ జిల్లా ఎడారిగా మారే పరిస్థితి ఉంది.

శ్రీ అలీ షబ్బీర్ మహమ్మద్: గౌరవ సభ్యులు రంగారెడ్డిగారు జెన్కో వారు వాటర్ మేనేజ్‌మెంట్ చేస్తున్నారన్నారు. అది కరెక్ట్ కాదు. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా కావలసిన రిక్వైర్‌మెంట్ అడుగుతాము. వారు చెప్పినట్లు, వాటర్ వదలుతాము. రాష్ట్ర ప్రభుత్వం ఈ రబీలో షుమారు రు.1,250 కోట్లు కరెంట్ ప్రైవేట్‌గా కొనుగోలు చేస్తోంది. దానికి కారణం సాగర్, శ్రీశైలంలో ఉన్న వాటర్ కేవలం కరెంటు గురించే వదలవద్దుఅని గౌరవ ముఖ్యమంత్రిగారు డైరెక్షన్ జన్కోకి ఇవ్వడంవల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు రు.1,250 కోట్లు అదనంగా ట్రాన్స్‌కోకి సహాయం చేయడం జరుగుతోంది. కేవలం ఒక్క చుక్క నీరు కూడా వృథాగా సముద్రంలో పోరాదు. గౌరవ సభ్యులు చెప్పింది కరెక్ట్ కాదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు రు.1,250 కోట్లు అదనంగా ఖర్చు పెడుతోంది. టెయిల్ పాండ్ గురించి ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి ' మే 'నెలలో వచ్చిన తరువాత ఆగష్టులో పని ప్రారంభించడం జరిగింది. బిహెచ్ఈఎల్.,కి ఆర్డర్స్ ఇచ్చాము. టర్‌బైన్స్ అన్నీ వస్తున్నాయి. సివిల్ వర్క్స్ త్వరగా జరుగుతున్నాయి. సరైన సమయంలోనే నవంబర్ 2008 వరకూ ఈ ప్రాజెక్ట్‌తోబాటు టెయిల్‌పాండ్ పూర్తి చేసి, దాని వల్ల 50 మెగావాట్ల అదనపు కరెంటును తయారుచేసి మొత్తం 1.4 టియంసి., నీరుని బ్యాక్‌గా పంపించి, పీక్ అవర్‌లో 500 మెగావాట్ల అదనపు పవర్‌ను తయారుచేస్తామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

డా.జి. విజయరామారావు: 2001 సంవత్సరం వరకూ ఈ రివర్సబుల్ యూనిట్ పేరు మీద, టెయిల్‌పాండ్ పేరు మీద, నాగార్జునసాగర్, కృష్ణా నదుల్లో లభ్యమవుతున్న నీటిని కృష్ణా డెల్టాకి తరలిస్తున్నారు. ఈ రోజు కాపాడతాము, రేపు పూర్తి చేస్తామని చెబుతూనే నిర్మాణం పనులు చేయకుండా ఉన్నారు. కృష్ణా డెల్టాలో వారికి నిర్ధేశించింది 181 టియంసి నీరు. కానీ ఈ రోజు రెండు పంటలలో దాదాపు 26 లక్షల ఎకరాలకు కృష్ణా డెల్టాలో నీరు అందిస్తున్నాము. ఒకవేళ టెయిల్ పాండ్ పూర్తి చేస్తే రెండు పంటలకూ 26

లక్షల ఎకరాలకు కృష్ణా నదిలో లభ్యమయ్యే నీటిని ఉపయోగించుకొనే అవకాశం సన్నగిల్లుతుంది. కాబట్టి గత ప్రభుత్వం టెయిల్‌పాండ్ నిర్మాణంలో శ్రద్ధ చూపెట్టలేదు. నిరాశక్తత చూపించింది. కావాలనే ఈ టెయిల్‌పాండ్ నిర్మాణం చేపట్టలేదు. ఇప్పుడు ఈ మంత్రిగారు చెప్పారు. మనకు పవర్ షార్టేజ్ లేదా? విద్యుచ్ఛక్తి కొరత తక్కువగా ఉందా? 8 గంటలలో 1.04 టియంసి ద్వారా 500 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయగలిగే అవకాశం ఉందని మంత్రిగారు చాలా స్పష్టంగా సమాధానం చెబుతున్నారు. ఒకవైపు టెయిల్‌పాండ్ నిర్మాణం తక్షణం పూర్తి చేసి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయగలిగే అవకాశం ఉన్నది. విద్యుచ్ఛక్తి కొరతను తీర్చగలిగే అవకాశం ఉన్నా ఇతర ప్రాజెక్టుల మీద చేపట్టగలిగే శ్రద్ధ పులిచింతల, పోతిరెడ్డిపాడు ఇటువంటి ప్రాజెక్టుల మీద చూపించే శ్రద్ధ ఈ టెయిల్ పాండ్ నిర్మాణంపట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపకపోవడంవల్ల నిర్మాణం పూర్తి కాలేదు. అందుకు ఈనాడు విద్యుచ్ఛకి కొరత తీర్చడంలో మనం పూర్తి స్థాయిలో విఫలమయ్యాము. ప్రభుత్వం టెయిల్ పాండ్ నిర్మాణం నిర్మించడంకోసం ముందుకు రాకపోవడంవల్ల వారి అశ్రద్ధ, నిరాసక్తత చూపించినందుకుగాను టి.ఆర్.ఎస్.,పక్షాన వాకౌట్ చేస్తున్నాము.

( టి.ఆర్.ఎస్., పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేయడం జరిగింది )

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్య:- తమరి ద్వారా ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని కోరేదేమంటే, ఆన్సర్ 'ఇ'లో ప్రాజెక్ట్ పనులు చేపట్టడం జరిగింది. అవి పూర్తి స్థాయిలో జరుగుతున్నాయి. 2008 నవంబరునాటికి పూర్తి చేసేందుకు కార్యక్రమాన్ని రూపొందించడమయిందని అన్నారు. వాస్తవాలు చెప్పేదేమిటంటే, అక్కడ 10 శాతం పనులు కూడా కాలేదు. ఎవరైనా సూపర్‌వైజర్‌ని పంపించి చూడమనండి. 2008 వరకూ ఎలా పూర్తి చేస్తారు. 10 శాతం పనులు కూడా పూర్తి కాలేదు.

ఉ.9.40

మీకు కమింట్‌మెంట్ లేదు, డబ్బులు ఇవ్వలేదు, ప్రాజక్టు లు మంజూరు చేయలేదని నేను అనడం లేదు. పది శాతం పనులు పూర్తి కాకుండా2008 నాటికి పూర్తి చేస్తామని సభకు వ్రాత పూర్వకంగా హామీ ఇవ్వడం అంటే, అది ఏ విధంగా సబబు. జెన్‌కోకు వాటర్ మేనేజ్‌మెంట్ ఇస్తున్నారు. జానారెడ్డి గారు క్యాబినెట్‌లో అయినా చెపుతున్నారో లేదో. ఆ నీరు అక్కర లేకపోతే, కనీసం క్రిందికి వదలవచ్చు కదా. ఖచ్చితంగా నల్గొండ జిల్లాకి సబంధించిన ఈ ప్రాజెక్టు వాటర్‌కి జన్‌కోకి సంబంధం ఉండవద్దు అని చెపుతున్నాను. 2008కి పూర్తి చేస్తామంటున్నారు. పది శాతం కంటే ఎక్కువ పనులు పూర్తి అయితే, మీరు ఆదేశాలు ఇస్తే, మళ్లీ నేను ఈ సభకు రాను. పది శాతం కంటే ఎక్కువ పనులు అయితే. మీరు ఏ విధంగా చేస్తారో చెప్పండి. దీనికి సంబంధించిన కార్యాలయాన్ని మిర్యాలగుడాలో పెట్టండి. నేను ఏదో ప్రొటెస్టు చేయడానికో, వాకౌట్ చేయడానికో సిద్ధంగా లేను. మీకు వాస్తవిక విషయాలు చెపుతున్నాను. మీరు 2008లో పూర్తి చేస్తామని అంటున్నారు. ఆఫీస్‌ని మిర్యాలగుడాలో పెట్టండి. లేదంటే నాగార్జున సాగర్‌లో పెట్టండి. మీరు అక్కడ పెట్టించి ఇక్కడ నుండి డ్రైవ్ చేయించడం వల్ల ఉపయోగం ఉంటుందని తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పడానికి సిద్ధమౌతున్నారు. 2008 సంవత్సరానికి ఎట్లా పూర్తి చేస్తారో చెప్పాలి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఎక్కడ ఏ చిన్న అవకాశం వచ్చినా, అదేదో రీజనల్ ఫీలింగ్ వచ్చేట్లు టి.ఆర్.ఎస్. వారు ప్రయత్నం చేయడం తప్పు. టి.ఆర్.ఎస్. నాయకులు మాట్లాడుతూ, కృష్ణా,

డెల్టాకి నీరు ఎక్కువగా ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే టెయిల్ పాండ్ కట్టారని మాట్లాడుతున్నారు. ఇది పూర్తిగా తప్పు. కృష్ణా డెల్టాకి ఏ మేరకు అవసరమైన నీరు ఇవ్వాలో ఆ మేరకు తప్పకుండా ఇస్తాము. Sir Arther Cotton created Krishna delta about hundred years back. టెయిల్ పాండ్ యొక్క ఉద్దేశ్యం ఏమంటే, ఎప్పుడైతే నాన్ పీక్ అవర్‌లో కరెంటు ఉత్పత్తి చేయకుండా పీక్ అవర్‌లో కరెంట్ ఉత్పత్తి చేసి నాన్ పీక్ అవర్స్‌లో మళ్లీ నీటిని వెనక్కు తోడుకొని, వీలైనంత ఎక్కువగా కరంటు ఉత్పత్తి చేయడమన్నది టెయిల్‌పాండ్ ఉద్దేశ్యం. ఇందులో ప్రాంతీయ తత్వాలు అని చూపించడం సరైన పద్ధతి కాదు. టి.ఆర్.ఎస్. సభ్యులు మాట్లాడుతూ, స్పీడీ యింప్లిమెంటేషన్ జరగడం లేదని అన్నారు. పోల వరం, పులిచింతల పనులు బ్రహ్మాండముగా జరుగుతున్నాయని అన్నారు. పోల వరం వారి దయవల్లే ఆగిపోయి ఇప్పటికి సంవత్సరన్నర అయింది. పోలవరం ఆగిపోయింది కేవలం వారి దయవల్లే. ఆగిపోయి సంవత్సరన్నర అయితే, అదేదో బ్రహ్మాండంగా జరుగుతోందని చెప్పి చూపించే ప్రయత్నం వారు చేయడం చాలా తప్పు. We are interested in the total development of the State. పులి చింతల పనులు విపరీతంగా జరుగుతున్నాయని అన్నారు. పులి చింతలకు ఉన్న ప్రాబ్లమ్స్ పులిచింతలకు ఉన్నాయి, పులిచింతల ఎంత తొందరగా కట్టాలంటే అంత త్వరగా కట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం. పులిచింతల కడితే ఏ ఒక్కరికీ నష్టం ఉండదు అధ్యక్షా. ఇది కడితే, ఉన్న నీటిని మరికొంత సక్రమంగా వాడుకోడానికి అవకాశం వస్తుంది. దురదృష్ట వశాత్తు సముద్రంలోకి నీరు పోతే సంతోషించే వారు కూడా ఉన్నారు ఈ రాష్ట్రంలో. సి.పి.ఎమ్. నాయకులు పది శాతం పనులు కూడా పూర్తి కాలేదన్న పద్ధతిలో మాట్లాడుతున్నారు.

In this connection, I would like to inform the august House that so far 30% of the earth work excavation has been completed overall. Out of which 57% of earthwork excavation has been completed and 70% of work pertaining to the Power House has been completed. Present progress of the project at civil side is that copper dam on right bank is completed upto E.I. plus 53 meters and 57% of earth work excavation has been completed in dam portion and further work is in progress. Concrete work is in progress in the dam foundation. 70% of earthwork excavation in Power House is completed in tail raise pool and the further work is in progress. 30% of earth work excavation is completed in tail raise channel and the further work is in progress. Necessary Purchase Orders are placed on the B.H.E.L. for the supply of electrical equipment during June 2006 and the dispatch of first consignment of equipment will commence from June 2007. ఏవేవి చేయాలో అన్నీ చేస్తున్నాము. ఈ ప్రభుత్వానికి ప్రాజక్టులు యింప్లిమెంట్ చేయాలన్నదే ప్రయారిటీగా ఉంటుంది. టెయిల్ పాండ్ నిర్మాణ విషయంలో whatever is to be done is being done on a war footing basis and I request one and all that let there not be any unnecessary misconceptions about this project.

## భద్ర ఎత్తిపోతల నీటి పారుదల ప్రాజెక్టు నిర్మాణం

ప్రశ్న నెం.**139**(6825)

Sri Devineni Rajasekhar (Kankipadu) - Will the Minister for Major Irrigation be pleased to state:

a) Whether it is fact that the construction works of Badra Lift Irrigation Project, on the River Badra are being taken up by the Karnataka Government.

b) If so, the loss going to be sustained by the State due to the same; and

c) The steps being taken by the Government to stop the construction of the said Project?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI P0NNALA LAXMAIAH):**

a) Yes Sir. The Lift Scheme is under investigation and is part of Second Phase of Upper Bhadra Project.

b) Tailend areas of TBPHLC and TBPLLC as well as the down stream projects like RDS and KC Canal are going to be effected.

c) State of Andhra Pradesh has taken-up this matter before New Krishna Water Disputes Tribunal and specific issues were framed and the same is pending for adjudication. The State of Andhra Pradesh also filed Interim Application to desist Karnataka from Construction of such illegal projects. The Tribunal disposed the same without any relief except observing that Karnataka cannot claim protection on such use on the basis of prior or committed utilization etc. communities have grown up and substantial amount have been spent in those projects and the matter will be gone into in detail in the main case.

Subsequently, Andhra Pradesh filed clarification under Section 5 (3) of ISRWD Act 1956, on the illegal construction of Karnataka Projects in Tungabhadra sub-basin, which is likely to come up for hearing before the New Krishna Water Disputes Tribunal shortly.

శ్రీ దేవినేని రాజశేఖర్ :- అధ్యక్షా, దురదృష్టకరమైన సంఘటన ఏమిటంటే, అక్కడ మహారాష్ట్ర, కర్నాటక ప్రభుత్వాలు ఏ ప్రాజెక్టులు కట్టుతున్నా అక్కడ ఉన్న ప్రతిపక్షాలు ఫుల్ సపోర్టుతో ఎవరూ నోరు మెదపకుండా ఎత్తిపోతల పథకాల నుండి చిన్న కాలువల వరకు అక్కడ ఉన్న ప్రతిపక్షాలు ప్రభుత్వానికి సపోర్టు చేస్తాయి. బాబ్లీ, ఎగువ భద్రా ప్రాజెక్టులు కడుతుంటే, అక్కడ ఉన్న వారు ఒక్కరు కూడా కామెంటే చేయడం లేదు. ప్రాజెక్టులు కట్టవద్దని గవర్నమెంట్‌కి వ్యతిరేకమైన చ ర్యలు ఎవయా చేయకుండా, అక్కడ ఉన్న

ప్రభుత్వానికి తూచా తప్పకుండా సపోర్టు అందిస్తున్నాయి. ఎగువ ప్రాంతంలో ఉన్న నీటిని ఎంతవరకు వినియోగించుకోవచ్చో అంత వరకు వారు ప్రాజెక్టులు కట్టుకొంటున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొనే నేడు నేను ఈ ప్రశ్నను వేయడం జరిగింది. మన ప్రభుత్వం ఎగువ భద్ర ప్రాజెక్టుపై ఏమైనా పరిశీలన చేసిందా అని అడుగుతున్నాను. ఈ భద్ర, ఎత్తిపోతల పథకానికి సంబంధించి ప్రభుత్వం దగ్గర సమాచారం ఏమైనా ఉందా, లేదా. ఈ భద్రా ప్రాజెక్టుపై గతంలో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ వద్ద మనం అభ్యంతరాలు పెట్టాము. అది వాస్తవమా, కాదా. కర్నాటక, బచావత్ అవార్డు ప్రకారం, భద్రా ప్రాజెక్టుకి 60 టి.ఎమ్.సి.ల నీటిని ఇచ్చింది. వారు పది టి.ఎమ్.సి.లు ఎక్కువగానూ, 23 టి.ఎమ్.సి.లు ఎత్తిపోతల ద్వారా అతిక్రమిస్తున్న మాట వాస్తవమా కాదా అని మంత్రి గార్ని అడుగుతున్నాను. 17.10.2006న జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 152ని కర్నాటక ప్రభుత్వం జారీ చేసిన మాట వాస్తవమా కాదా చెప్పండి. దీని విషయం ఆలోచించాల్సిన అవసరం ఉంది. కర్నాటక ప్రభుత్వం ఈ ప్రాజెక్టు ద్వారా ఎన్ని నిధులు ఖర్చు చేస్తున్నదో చెప్పాలి. వారు ప్రాజెక్టు కట్టుకొంటున్నారు కానీ మనం ఏమీ చేయలేకపోతున్నాము. ఎగువన ఉన్న రాష్ట్రాల వారు ప్రాజెక్టులు కట్టుకొంటున్నారు, మనం మాట్లాడలేకపోతున్నాము. మనం ఏమైనా చేయగల్గితే, ట్రిబ్యునల్ ముందు అప్పీల్ చేయగల్గుతున్నాం, సుప్రీం కోర్టులో ఛాలెంజ్ చేస్తున్నాము. మన రాష్ట్రంల ఏ ప్రాజెక్టులు కట్టినా ప్రతిపక్షాలు, ప్రతి ఒక్కరూ వారికి చేతనైనంత వరకు కోర్టుల ద్వారా ఈ రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు కట్టరాదన్నాట్లు ప్రవర్తిస్తున్నారు.
ఉ.9.50

ఎగువ రాష్ట్రాలలో ఉన్న వారిని చూసి అయినా మనం కొంచెం సిగ్గుపడి, మనమంతా ఒకే త్రాటిపై నిలబడి ఈ ప్రాజెక్టులను ఏ విధంగా సాధించుకోవాలి అనేది చూడాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా కడుతున్న కట్టడాల మీద రాష్ట్ర ప్రభుత్వం ట్రిబ్యునల్లో క్లారిఫికేషన్సు అడుగుతున్న నేపథ్యంలో వారు నన్ను 7 క్లారిఫికేషన్సు అడిగారు. ఇందులో ఈ ప్రాజెక్టుల మీద పూర్తి సమాచారం ప్రభుత్వం దగ్గర ఉందా అన్నారు? 2002 లో కర్ణాటక ప్రభుత్వం కేవలం ఇన్వెస్టిగేషన్ అండ్ సర్వే కోసం మాత్రమే టెండర్సు నోటిఫికేషను ఇచ్చిన విషయం నేను ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. ఇప్పటికీ, ఈ రోజుకు కూడా అది ఇంకా ఇన్వెస్టిగేషన్ స్టేజ్‌లోనే ఉంది. కాకపోతే ఆ రాష్ట్ర ప్రభుత్వం ట్రిబ్యునల్ ముందు మనం నీరు వాడుకునే విధంగా చెప్పిన విషయం మా పరిశీలనలో ఉంది, రుజువు చేయడానికి కంప్లీట్ డిపిఆర్ మాత్రమే ట్రిబ్యునల్ ముందు ఉంచింది. రెండవది, జీవో పై సమాచారం మరియు ప్రాజెక్టుల రిపోర్టు ఇచ్చిన సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క commitment for construction is being shown to the Tribunal. ట్రిబ్యునల్‌లో ఉంది. ట్రిబ్యునల్ క్లారిఫికేషన్సు ఇది ఏర్పడిన తర్వాత అక్రమ కట్టడాలు , సుమారు 10 అంశాల మీద రాష్ట్రప్రభుత్వం 82.54 టిఎంసిల నీటిని అక్రమంగా కేటాయించిన నీటి కంటే ఎక్కువగా వాడుతూ ప్రాజెక్టులు కట్టడానికి సంకల్పించిందనే విషయాన్ని ట్రిబ్యునల్ ముందుకు తీసుకుపోయింది అనే మాట వాస్తవం. ట్రిబ్యునల్ దీనిని పూర్తి పరిశీలన చేస్తామన్న మాట వాస్తవం. ట్రిబ్యునల్ పూర్తి ఇంటెరిం అప్లికేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చి, ఈ ప్రాజెక్టులను అడ్డుకోడానికి ప్రయత్నించిన మాట వాస్తవం. ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు కర్ణాటక అభ్యంతరాలకు అదే విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభ్యంతరాలకు కూడా అనుమతి ఇవ్వకుండా ప్రయర్ యుటిలైజేషన్ మీద హక్కు ఉండదనే మాట చెబుతూ, చేపట్టిన నేపథ్యంలో U/s 5 (3) of the Inter State River Water Dispute Act, క్లారిఫికేషన్సు కూడా అడిగేరు. ఇవి ట్రిబ్యునల్ ముందు వాదనలకు వస్తున్నాయి. దీని వల్ల ఆపగలిగే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది అనే అంశాలను పరిగణనలోకి తీసుకుంటాము. అదే విధంగా ఎన్ని నిధులు ఇచ్చారో

కూడా ఇక్కడ రాశారు. 60 టిఎంసిలు అనే మాట కూడా చెప్పారు. ఇది వాస్తవం కాదు. ఇందులో 9 ప్రాజెక్టులకు గాను Upper Tunga across river Tunga, Singatlur Lift across Tungabhadra, Basapur Lift across tributary to Tungabhadra, Sasalwad Lift across tributary to Tungabhadra, Tungabhadra foreshore lift schemes, Upper Bhadra across river Bhadra, Lakya Dam near Kudrimuikh, Varada across tributary to Tungabhadra and Bennur Balancing Reservoir.

ఈ విధంగా 82.54 టిఎంసిల నీటిని వాడుకునే విధంగా ట్రిబ్యునల్ ముందు ఉంచడమే కాకుండా రెండు మూడు ప్రాజెక్టులు కన్‌స్ట్రక్షనులో ఉండటం, మిగతావి ఇన్వెస్టిగేషనులో ఉన్నాయి. దీని పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. 1976లో బచావత్ ట్రిబ్యునల్ ఏర్పడి, రాష్ట్ర ప్రభుత్వం 36 టిఎంసిల నీటి వినియోగంతో 4.1 లక్షల ఎకరాలకు నీరు ఇచ్చే పథకం అడిగితే బచావత్ ట్రిబ్యునల్ పూర్తిగా దానికి ఒప్పుకోలేదు. The Tribunal did not allocate any water stating that the project is deferred due to non-availability of sufficient waters.
అని ఇచ్చారు. ఆ తర్వాత స్టేట్ ఆఫ్ కర్ణాటక also pleaded before the Bachawat Tribunal for allocation of 15 TMC of water for the above project from surplus waters. The Bachawat Tribunal rejected the plea of Karnataka at that time. 2002లో మొత్తం మాస్టర్ ప్లానులో భాగంగా ఈ బచావత్ అవార్డు ట్రిబ్యునల్ కాల పరిమితి అయిపోయిన తర్వాత ఈ విధంగా 10 టిఎంసిలు, 23 టిఎంసిలు మొత్తం 4 లక్షల 10 వేల ఎకరాలకు కొనసాగించే విధంగా అప్పర్ భద్ర ప్రాజెక్టు కోసం ఇన్వెస్టిగేషను కోసం టెండర్సు పిలవడం, ప్రాజెక్టు రిపోర్టులు తయారు చేయడానికి వారు సంకల్పించిన విధానానికి ట్రిబ్యునల్ ముందు ఉంచడం జరిగింది. ఈ క్లారిఫికేషన్సు పై ఈ మధ్యనే డిస్కషన్సు జరుగుతున్నాయి. వాదనలు వినవస్తున్నాయి. కాని, రాష్ట్ర ప్రభుత్వం విషయంలో అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి ఉండవలసిందిగా గౌరవ సభ్యులు గుర్తు చేశారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో రాజకీయాలు ఉండకూడదు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

శ్రీ దేవినేని రాజశేఖర్ : అధ్యక్షా, కే.సి. కెనాల్‌లో 78 వేల ఎకరాలు అదే విధంగా టి.బి.టి. ఆర్.టి , ఎస్.ఆర్. టి కింద 36 వవేల ఎకరాలు ఉంది. ఎల్.ఎల్.సి కింద 49 వేల ఎకరాలు కలిసి 6 లక్షల ఎకరాలు, ఈ మొత్తం కూడా దరిదాపు ఎండిపోతున్న పరిస్థితి, దెబ్బతినే పరిస్థితి ఉంది. దాని మీద మీరు కాన్సన్ట్రేట్ చేస్తున్నారా? అదే విధంగా క్లారిఫికేషన్స్ I want to know as to whether clarifications have been filed under Section 5 (3) of the Inter State River Water Dispute Act 1956.
ఆ క్లారిఫికేషన్సు ఏమిటి? దాని వివరాలు సభకు తెలియజేయాలని కోరుతున్నాను.

SRI PONNALA LAXMAIAH : If the Hon'ble Member wants, I can give the detailed report asked by the State of Andhra Pradesh.

MR. SPEAKER : Minister Garu, you send a copy of it to the Member.

(అంతరాయం )

Now, after 9.30 a.m., only single supplementaries. There are well established norms. Let us continue with that. Gaffoor Sab, again you will have ample opportunities. In the next few days, you can raise this matter. Now Question No.7451,

(INTERRUPTIONS CONTINUED)

You give your suggestion. What do I do? You have to come with a suggestion. What is the option available for the Chair, now you tell me? What is this? You should also realize. I do not understand your anxiety over this. It is a well established norm. గఫూర్ గారూ , ఇంపార్టెంటే, ఫస్ట్ క్వశ్చన్ నుంచి నేను చెబుతూనే వస్తున్నాను. దానిలో ఆవేదన దేని కొరకు? I do not see any reason for this. It is an established practice that after 9.30 a.m., only single supplementaries.

(అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్) : స్పీకరు గారూ తమరిని ఇబ్బంది పెట్టినా.....

మిస్టర్ స్పీకర్ : వన్‌మినిట్, ఇప్పుడు సమయం 9.30 గంటలు. సింగిల్ సప్లిమెంటరీ అనే సంప్రదాయం ఎందుకు పెట్టాము? 10.00 గంటలు లేక 10.15 నిమిషాలకల్లా క్వశ్చన్ అవర్ పూర్తి అయితే మిగతా అంశాలను మనం టేకప్ చేయవచ్చు . అందువల్ల ప్రతి ప్రశ్నకూ 5 లేక 6 నిమిషాలు తీసుకుంటే, అని ప్రశ్నలకూ సమయం సమానంగా వస్తుందని మొదటి రోజు నుంచీ నేను చెబుతూనే ఉన్నాను. 9.30 గంటలు అయినా క్వశ్చనవర్ ఇంకా కంటిన్యూ కావాలని అని మీరు అనుకుంటే మరి రూల్స్‌ను ఎమెండ్ చేసుకుని దాని మీద ఎలా చేయాలో మీరంతా కూర్చుని నిర్ణయం చేయండి. దాని ప్రకారర చేద్దాము.

ఉ.10.00

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: స్పీకర్ సర్, ఇది చాలా ప్రాధాన్యత కలిగిన అంశం. కనుక మేము మిమ్మల్ని కొద్దిగా ఇబ్బంది పెట్టాము. కృష్ణా ట్రిబ్యునల్‌నుండి అందిన ఇన్ఫర్మేషన్ ప్రకారం భద్రా నదిపైనే కాకుండా వేరే వాటిపై కూడా సుమారు 278 టి.ఎం.సి.లకు సంబంధించిన ప్రాజెక్టులు కట్టడం జరుగుతోంది, కట్టాలనే ప్రపోజల్‌లో వారు ఉన్నారు. మహారాష్ట్రలో 79 టి.ఎం.సి.లు అంటే సుమారు 80 టి.ఎం.సి.లు అక్కడ, 278 టి.ఎం.సి.లు వరకు ఇక్కడ, సుమారు 350 టి.ఎం.సి.ల వరకు వారు ప్లాన్ చేసుకుని ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్స్ టేకప్ చేస్తున్నారు, ఇంకా ఫర్‌దర్‌గా ప్రాజెక్ట్స్ కడతామని క్లియర్‌కట్‌గా చెబుతూ ట్రిబ్యునల్ ముందుకు వస్తున్నారు. ఎలాంటి పర్మిషన్ లేకుండా పైన కడుతున్న ప్రాజెక్టులపైన ప్రభుత్వపరంగా సరైన విధంగా ట్రిబ్యునల్ దృష్టికి తీసుకుపోవటంలో ప్రభుత్వం ఫెయిల్ అవుతోంది. వీరెంతవరకు వెళ్లిపోయారంటే, చేపడుతున్న ప్రాజెక్టులను సర్‌ప్లస్ వాటర్‌పైకాకుండా నికర జలాలపైనే కట్టుకుంటామనే విషయాన్ని ట్రిబ్యునల్ దృష్టికి తీసుకుపోయారంటే నీటిపారుదల రంగానికి సంబంధించిన విషయం ఎంత గందరగోళానికి గురిచేస్తున్నారో అర్థంచేసుకోవాలి. ప్రభుత్వం చర్య మూలంగా భవిష్యత్తులో చాలా కష్టం అవుతుంది. ఒకవైపు పైన కడుతున్న ప్రాజెక్ట్స్‌ను నిలుపుదలచేయలేకపోతున్నారు, మరొకవైపు సర్‌ప్లస్ వాటర్ సరిగా క్లెయిమ్ చేయలేకపోతున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ ట్రిబ్యునల్‌ముందు సరిగా వాదన చేయలేకపోతోంది. అక్కడ కడుతున్న ప్రాజెక్టులను నిలుపుదలచేయటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమౌతున్నది. దీనిని మేము తీవ్రంగా నిరసిస్తున్నాము.

(నిరసన తెలియచేసిన అనంతరం గౌరవసభ్యులు తమకు కేటాయించిన సీటులో కూర్చున్నారు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, సుదీర్ఘ పరిపాలనా అనభవం కలిగినవారు, గతంలో ఉన్నత స్థానాలలో ఉండి ప్రస్తుతానికి ప్రతిపక్షంలో ఉన్నవారు చెప్పే నిరసనలు చూస్తుంటే చాలా జాలి కలుగుతోంది. అవాస్తవాలను ప్రజలకు చెప్పి ఉనికిని కాపాడుకోవాలంటే నేను ఏమీ చేయలేను.

శ్రీ కె. బలరామకృష్ణమూర్తి (అడ్డంకి): కాగితం చూడమనండి, క్లారిఫై చేయమనండి.

SRI PONNALA LAKSHMAIAH: I will have a Debate. I have clarified many a time. The Government is protecting the interests of the State. On the contrary, the previous Government failed to protect the interests of the people. I am on record. I want to prove also. వారు ఒక బాధ్యతాయుతమైన పొజిషన్‌లో ఉండి ఈవిధంగా ఆరోపణలుచేయటం తగదు. కర్ణాటక ప్రభుత్వం 82 టి.ఎం.సి.లు వాడుకునే విధంగా ట్రిబ్యునల్‌ముందు వాదన వినిపిస్తే రాష్ట్రప్రభుత్వం దానిని అడ్డుకోవటానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నది. Under Section 5 (3), we have filed clarifications. The clarifications are in progress. The hearing is going on. The State Government will not compromise with the interests of the people. It can be stated categorically. ఏదో భూతద్దంలో చూపిస్తున్నారు. 82 టి.ఎం.సి.లను వారు ప్రాజెక్ట్‌ల రూపంలో పెట్టినంత మాత్రాన రూ.270 కోట్లని ఇక్కడ చిత్రీకరించటం, భూతద్దంలో చూపించటం, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి మేమేదో చేస్తున్నామనే విధంగా ఈరోజు ఇక్కడ వీరు నిరసన తెలియచేయటం చాలా విచారకరం. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఈ ప్రభుత్వం, రాజశేఖరరెడ్డిగారి నాయకత్వంలో అన్ని చర్యలు చట్టబద్దంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా, ప్రజాస్వామ్యయుతంగా అన్ని కార్యక్రమాలను చేస్తూ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడతామని తెలియచేస్తున్నాను.

## మునుగోడు నియోజకవర్గంలో నాంపల్లి జూనియర్ కళాశాలకు పక్కాభవన నిర్మాణం

ప్రశ్న నెం.88(7458)

సర్వశ్రీ చాడా వెంకటరెడ్డి, జి. దేముడు (చింతపల్లి), పి. వెంకట్‌రెడ్డి (మునుగోడు), షేక్ నాసర్ వలి (విజయవాడ పశ్చిమ), ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ), పి. వెంకటేశ్వర్లు (బూర్గంపహాడ్) – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) నల్గొండ జిల్లా, మునుగోడు నియోజకవర్గంలో, నాంపల్లి జూనియర్ కళాశాలలకు క్రొత్త పక్కా భవనం లేని కారణంగా ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలను ఒకే భవనంలో షిఫ్ట్ పద్ధతిలో నడిపిస్తున్నారన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఆ) అయితే, నాబార్డ్ నిధులతో కళాశాల కోసం భవనాన్ని నిర్మించే ప్రతిపాదనను ప్రభుత్వం యోచిస్తున్నదా?

ఇ) సదరు ప్రతిపాదనను ఎప్పటిలోగా అమలుచేస్తారు?

**ఉన్నత విద్యాశాఖామంత్రి (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు):**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) 2007-08 సంవత్సరంలో నాబార్డ్‌కు మంజూరు నిమిత్తం ఈ ప్రతిపాదనను పంపడమవుతుంది.

శ్రీ పి. వెంకటరెడ్డి: గౌరవనీయులైన విద్యాశాఖామంత్రిగారి జవాబు సంతృప్తికరంగా లేదు. నాంపల్లి జూనియర్ కాలేజ్ మునుగోడు నియోజకవర్గంలో ఉన్న ఏకైక ప్రభుత్వ జూనియర్ కాలేజ్. ఇది ఏర్పడి 5 సంవత్సరాలు దాటింది. కాలేజ్ భవనం లేని కారణంగా ఉన్నత పాఠశాలలో ఈ కాలేజ్ నిర్వహించబడుతోంది. దీనివలన జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇబ్బందులకు గురికావటమేకాకుండా షిఫ్ట్ సిస్టమ్‌లో నడవటంవలన ఉన్నత పాఠశాల విద్యార్థులు కూడా చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. హైస్కూల్‌లోగాని, జూనియర్ కాలేజ్‌లోగాని ఎస్.సి., ఎస్.టి., బలహీనవర్గాల విద్యార్థులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. మొత్తం నియోజకవర్గంలో ఉన్న ఒకే ఒక్క కళాశాలకు, భవనంలేని జూనియర్ కళాశాలకు భవనం నిర్మించటానికి ఇన్ని సంవత్సరాలు తీసుకోవటం చాలా విచారకరం. 'సి' ప్రశ్నకు సమాధానమిస్తూ 2007-08 సంవత్సరంలో నాబార్డ్‌కు మంజూరు నిమిత్తం ఈ ప్రతిపాదనను పంపడమవుతుందని చెప్పారు. ఇప్పటివరకు కాలేజ్ భవనాలకు ప్రతిపాదనలు పంపకపోవటం పక్షపాత ధోరణికి నిదర్శనంగా నేను భావిస్తున్నాను. రకరకాలుగా నిధులు సేకరించి సంవత్సరంన్నర క్రితం గౌరవనీయులైన విద్యాశాఖామంత్రిగారిచే అక్కడ శంఖుస్థాపన చేయించాము. కనీసం సగం భవనమైనా పూర్తిచేసి కాలేజ్‌ను అందులోకి షిఫ్ట్‌చేసి అటు హైస్కూల్ విద్యార్థులకు, ఇటు జూనియర్ కాలేజ్ విద్యార్థులకు న్యాయం చేద్దామని ప్రయత్నం చేశాము. మంత్రిగారివద్దకు, కమిషనర్‌గారివద్దకు అనేకసార్లు వెళ్లాము. హామీలు దొరికాయి తప్ప పనులు కాలేదు. రూ.10 లక్షలు ఇచ్చి సంవత్సరం అయినది. ఇప్పటికి రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ ఇక్కడ విడుదలైందికాని వారికి చేరలేదు. 2007-08 సంవత్సరానికిగాను నాబార్డ్‌కు పంపినప్పటికీ తాత్కాలికంగా భవనం పూర్తిచేయటానికి రూ.15 లక్షలు కావాలని వారిని కోరాను, కమిషనర్‌గారిని కోరాను. హామీ ఇచ్చినప్పటికీ అమలుచేయలేదు. ఈ సభద్వారా నేను కోరేదేమంటే ఏప్రిల్ నెలలో అయినా ఈ మొత్తాన్ని విడుదలచేస్తే కనీసం వచ్చే అకడమిక్ ఇయర్‌నుండి అయినా సగం భవనం పూర్తిచేస్తే కాలేజ్‌ను అందులోకి షిఫ్ట్‌చేయటానికి అవకాశం ఉంటుంది. అందుకోసం గౌరవనీయులైన మంత్రిగారు హామీ ఇవ్వాలని కోరుకుంటున్నాను.

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు: గౌరవసభ్యులు చెప్పినట్లు 2001-02లో దీనిని స్టార్ట్ చేశాము. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతే దానికి మేము శంఖుస్థాపనచేసి బిల్డింగ్స్ శాంక్షన్ చేయటం జరిగింది. పార్లమెంట్ సభ్యుల నిధులనుండి వారు కొంత తీసుకువచ్చారు. ప్రభుత్వంనుండి 2005-06లో రూ.5 లక్షలు, 2006-07లో, అంటే జరుగుతున్న సంవత్సరంలో రూ.5 లక్షలు, మొత్తం రూ.10 లక్షలు ఇవ్వటం జరిగింది. స్లాబ్ లెవెల్లోకి వచ్చింది. 10 రూమ్స్ కన్‌స్ట్రక్షన్ జరుగుతున్నాయి. సభ్యులు షిఫ్ట్ సిస్టమ్ నడుస్తోందని చెప్పారు. షిఫ్ట్ సిస్టమ్ తీసేసి ఈ కాలేజ్‌ను వేరేగా రన్ చేస్తున్న పరిస్థితులు ఉన్నాయి. నాబార్డ్‌క్రింద ప్రపోజల్స్ రెడి అయ్యాయి. ఆర్.ఐ.డి.ఎఫ్.-13 క్రింద రూ.26.24 లక్షలకు ఈ సంవత్సరం ప్రపోజల్స్ పంపిస్తున్నాము. 2008 అంతానికి కాలేజ్ తప్పకుండా పూర్తవుతుంది. గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఏవైనా నిధులు కొంత ఇచ్చేట్లయితే, కాలేజ్ బిల్డింగ్స్ పూర్తవటానికి అవకాశం ఉంటే వారు కోరినట్లుగా వచ్చే అకడమిక్ ఇయర్ ప్రారంభం అయ్యేప్పటికి కొన్ని భవనాలను పూర్తిచేయటానికి ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

శ్రీ పి. వెంకటరెడ్డి : అధ్యక్షా, నిధులు ఇవ్వకుండా మాట్లాడితే ఉపయోగం ఉండదు. రూ.15 లక్షలు ఇస్తే గ్రౌండ్ ఫ్లోర్ సగం పూర్తవుతుంది. నేను స్పెసిఫిక్‌గానే అడుగుతున్నాను సర్. గౌరవ పార్లమెంట్ సభ్యులు రూ.17 లక్షలు ఇచ్చారు. ప్రభుత్వం తరపునుండి రూ.10 లక్షలు ఇచ్చారు. అవికాకుండా మేము ఇంకా రకరకాల నిధులు తెచ్చాము. ఇప్పటివరకు దాదాపు రూ.30 లక్షలు ఖర్చుచేశాము. గ్రౌండ్ ఫ్లోర్ కావటానికే

ఇంకా రూ.15 లక్షలు కావాలి. ఫుల్ ఫ్లెడ్జ్‌డ్‌గా కావాలంటే వారు చెబుతున్న రూ.26 లక్షలు రెండవ ఫేజ్‌లో ఉపయోగపడతాయి. గ్రౌండ్ ఫ్లోర్‌కు రూ.15 లక్షలు తక్షణం వారు విడుదలచేసి ఆదుకోవాలని కోరుతున్నాను. మంత్రిగారు స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: సభ్యులు నబార్డు నుంచి నిధులిప్పిస్తారా అని అడిగారు. నబార్డు నుంచి ఇప్పిస్తామని చెబుతున్నాను. కేవలం నబార్డు డబ్బులు పనికిరావు వేరే డబ్బులు పనికొస్తాయని చెప్పటం కరెక్ట్ కాదు. నేను చెప్పేదేమంటే ఎంత డబ్బు అవసరమౌతుందో వాటిని నెక్స్ట్ అకడమిక్ ఇయర్‌లో అంటే జూన్ నెలలో ఎంతో కొంత శాంక్షన్ చేయించి కొన్ని రూమ్స్ కంప్లీట్ అయ్యేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. బ్యాలన్స్ అమౌంట్ ఆగస్ట్/సెప్టెంబర్ నెలల్లో నబార్డు నుంచి శాంక్షన్ అయితే ఫుల్‌ఫ్లెడ్జ్‌గా 2008 సంవత్సరానికి పూర్తి చేయిస్తామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ పల్లా వెంకటరెడ్డి: ఆ కాలేజీ బిల్డింగ్‌ను ఎలాగైనా సరే కంప్లీట్ చేయించమని చెప్పండి సార్ ........

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: ఆ కాలేజీ బిల్డింగ్‌ను కంప్లీట్ చేయిస్తాము సార్.

మిస్టర్ స్పీకర్: కంప్లీట్ చేయిస్తామని చెబుతున్నారు కదా ........ Question Nos. 142(7481) and 134(7173) have been postponed at the request of the Hon'ble Members. Question No. 7578, Minister for Municipal Administration and Urban Development.

## నగరపాలక సంస్థలలో భూగర్బ మురుగు నీటి పారుదల వ్యవస్థ

ప్రశ్న నెం.148 (7578)

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డి (కోయిలకుంట్ల) – గౌరవనీయులైన మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా:

అ. రాష్ట్రంలో కార్పోరేషన్లు, మునిసిపాలిటీల మొత్తం సంఖ్య ఎంత?

ఆ. మునిసిపల్ కార్పోరేషన్లలో పూరిగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను సమకూర్చని విషయం కూడా వాస్తవమేనా?

ఇ. రాష్ట్రంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను సమకూర్చిన అన్ని మునిసిపల్ కార్పోరేషన్లలోని ప్రాంతాల శాతమెంత?

ఈ పూరిగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను ఎప్పటికి సమకూరుస్తారు; సదరు అవసరాల కోసం ఎంత మొత్తం కావలసి వుంటుంది?

ఉ. ఈ విషయంలో తీసుకోబోయే చర్యలు ఏమిటి?

**మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి(శ్రీ కోనేరు రంగారావు):**

అ. రాష్ట్రంలో 14 మునిసిపకార్పోరేషన్లు, 122 మునిసిపాలిటీలు వున్నాయి.

ఆ. అవునండీ.

| | | |
|---|---|---|
| ఇ. | ఏలూరు | 30 శాతం |
| | రాజమండ్రి | 10 శాతం |
| | గుంటూరు | 23 శాతం |
| | నెల్లూరు | 15 శాతం |
| | విశాఖపట్టణం | 2.72 శాతం |
| | విజయవాడ | 40 శాతం |
| | హైదరాబాదు | 65 శాతం |

ఈ. సుమారు రు. 5159.30 కోట్ల అంచనా వ్యయంతో 2014 నాటికి 14 మునిసిపకార్పోరేషన్లన్నింటిలోనూ, విశాఖపట్టణంలో 2012 నాటికి, విజయవాడలో 2015 నాటికి, హైదరాబాదులో 2012 నాటికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించటం జరిగింది.

ఉ. యుఐడిఎస్ఎస్ఎంటి క్రింద కేంద్ర ప్రభుత్వం కడప జిల్లాకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను ఇప్పటికే మంజూరు చేసింది. నిజామాబాదు, కరీంనగర్ జిల్లాలకు సవివరమైన ప్రాజెక్టు నివేదికలను తయారుచేసి యుఐడిఎస్ఎస్ఎంటి పథకం క్రింద మంజూరు నిమిత్తం కేంద్రప్రభుత్వాన్నికోరడమైనది. మిగిలిన కార్పోరేనషన్లకు సవివరమైన ప్రాజెక్టు నివేదికలను తయారుచెయ్యడం జరుగుతున్నది.

విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదులకు సంబంధించి అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థలో కొంత భాగాన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలైన జెఎన్ఎన్‌యుఆర్ఎం, ఎన్ఆర్‌సిపి పథకాల క్రింద ఇదివరకే మంజూరు చేసింది. మిగిలిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి భాగాన్ని రాబోయే కాలంలో జెఎన్ఎన్‌యుఆర్ఎం క్రింద ప్రతిపాదించడమవుతుంది.

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః నమస్కారం సార్ ........ ముఖ్యంగా నీరు జీవించడానికి ఆధారమయితే మురుగు నీరు అనేది ప్రాణాలకే ప్రమాదం. నేనడిగిన ఫస్ట్ క్వశ్చన్‌కు రాష్ట్రంలో 14 మునిసిపల్ కార్పోరేషన్లు, 122 మునిసిపాలిటీలున్నాయని మంత్రి గారు చెప్పారు. నెక్ట్స్ క్వశ్చన్ మునిసిపల్ కార్పోరేషన్లలో కూడా పూర్తిగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను సమకూర్చని విషయం వాస్తవమేనా అంటే వాస్తవమే అన్నారు. ఓ.కె. థర్డ్ క్వశ్చన్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను సమకూర్చిన మునిసిపల్ కార్పోరేషన్లలోని ఆ ప్రాంతాల శాతమెంత అంటే ఆ శాతాలు కూడా చెప్పారు. రాష్ట్రంలోని మునిసిపకార్పోరేషన్లు 14 అన్నారు. కాని తిరుపతి కూడా మునిసిపల్ కార్పోరేషన్ కాబోతున్నది. దానికి సంబంధించిన నోటిఫికేషన్ ఇచ్చారో లేదో నాకు తెలియదు. ఒకవేళ ఇచ్చివుంటే మొత్తం మునిసిపల్ కార్పోరేషన్లు తిరుపతితో కలుపుకొని 15 అవుతాయి. అయితే ప్రస్తుతం ఏడు మునిసిపల్ కార్పోరేషన్లలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం వుందని చెబుతూ ఎంతెంత శాతం వుందో కూడా చెప్పారు. అవి ఎట్లా వున్నాయంటే ఏలూరులో 30 శాతం వుందంటే ఇంకా 70 శాతం కవర్ కాలేదన్నమాట. రాజమండ్రిలో 10 శాతం మాత్రమే వుందంటే ఇంకా 90 శాతం కవర్ కాలేదు.

మిస్టర్ స్పీకర్ః ఆ డీటెయిల్స్ అన్ని రిప్లైలో ఇచ్చారు .... మీరు అడగదలచుకున్న మెయిన్ క్వశ్చన్స్ అడగండి .......

శ్రీ చల్లా రామకృష్ణా రెడ్డిః మెయిన్ క్వశ్చన్‌కే వస్తున్నాను సార్ ..... గుంటూరులో 23 శాతం మాత్రమేకవర్ అయి ఇంకా 77 శాతం కవర్ కాలేదు. నెల్లూరులో 15 శాతం మాత్రమే కవర్ అయి ఇంకా 85 శాతం కవర్ కావలసివుంది. సార్ .... విశాఖపట్టణం మునిసిపల్‌కార్పోరేషన్ ..... అంటే ఆఫ్టర్ ది క్యాపిటల్ సిటీ అని అందరికీ తెలుసు. అంతేకాక ఇండస్ట్రియల్‌గా కూడా బాగా అభివృద్ధి చెందిన సిటీ మాత్రమే కాక ఎంతోమందిని బాగా ఆకర్షించే ఆ కార్పోరేషన్‌లో 2.72 శాతం మాత్రమే .... అంటే 97 శాతం దరిదాపుగా ఇంకా కవర్ కాలేదు. విజయవాడలో ఇంకా 60 శాతం కవర్ కాలేదు. హైదరాబాదులో కూడా 65 శాతం మాత్రమే కవర్ అయింది. ఇప్పుడు అండర్‌గ్రౌండ్ డ్రైనేజి సిస్టం కేవలం ఏడు మునిసిపల్ కార్పోరేషన్లలోనే అమలుచేస్తున్నారు. అంటే the rest of the seven Municipal Corporations, తిరుపతిని మినహాయించినప్పటికీ ఇంకా ఏడు మునిసిపల్ కార్పోరేషన్లలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం లేదని దాని అర్థం. ఎందుకంటే ఏడు మునిసిపల్ కార్పోరేషన్ల పేర్లే ఇందులో ఇచ్చారు తప్ప మిగతా ఏడు కార్పోరేషన్ల పేర్లు ఇవ్వలేదు. మీ ద్వారా గౌరవ మంత్రి గారిని నేను అడుగుతున్నాను. ఇప్పుడు ఈ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంకి డ్రైనేజి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ కూడా ముఖ్యం. ఎందుకంటే these are interlinked. Both underground drainage as well as treatment plants of drain water are interlinked కాబట్టి ఇప్పుడు రమారమి ఈ 14 మునిసిపల్ కార్పోరేషన్లలో ఎన్ని మిలియన్ లీటర్ల మురుగునీరు పోతున్నదో వారి దగ్గర ఆ వివరాలు వుంటే చెప్పాలని కోరుతున్నాను. అందులో ఎన్ని మిలియన్ లీటర్ల మురుగు నీరు శుద్ధి అవుతున్నది? మునిసిపాలిటీలలో కాకపోయినా కనీసం మునిసిపల్ కార్పోరేషన్ సిటీలలో అయినాసరే ఈ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తారా? ఇప్పుడున్న మునిసిపల్ కార్పోరేషన్ సిటీలలో ఎన్ని చోట్ల ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ ఉన్నాయి? ఈ ట్రీట్‌మెంట్ ప్లాంట్స్ విషయంగా గౌరవ ముఖ్యమంత్రి గారు 2006 జూలైలో ఒక ప్రకటన చేశారు. ఆయన ప్రకటించారు అంటే నూటికి నూరుపాళ్లు ఇంప్లిమెంట్ అవుతుందని రాష్ట్ర ప్రజల నమ్మకం. ఆయన ప్రకటన ఇచ్చినా, ప్రామిస్ చేసినా అది జరుగుతుంది. ముఖ్యమంత్రి గారు ప్రకటించిన విధంగాఅన్ని మునిసిపల్ కార్పోరేషన్లలోనూ మురుగునీటిని శుద్ధి చేసే ట్రీట్‌మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తారా? శుద్ధి చేసిన నీటిని తిరిగి రీసైక్లింగ్ ద్వారా రీయూజ్ చేస్తారా? అట్లాగే ట్రీట్‌మెంట్ ప్లాంట్స్‌ను గవర్నమెంట్ యాజ్ వెల్ యాజ్ ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించారు కాబట్టి దానిని అమలు చేయాలని కోరుతున్నాను. ఈ మురుగునీటి వల్ల ఎంత అనర్థం జరుగుతుందో తమరికి తెలియనిది కాదు. ఎందుకంటే ఆ మురుగు నీరంతా సమీపంలోని నదుల్లో చెరువుల్లో కలిసిపోయి అవి కూడా కలుషితమైపోవటం జరుగుతుంది. తద్వారా అండర్‌గ్రౌండ్ వాటర్ కూడా కలుషి తమైపోయి అనేక అనర్థాలకు మూలమవుతుంది. అందుచేత దయచేసి ఈ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంను అమలు చేయటానికి first of all ఏదైనా ఒక ప్రణాళిక తయారు చేసి ముందుగా14 మునిసిపల్ కార్పోరేషన్ సిటీలలో అమలు చేసి, తరువాత మిగతా మునిసిపాలిటీలలో అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లయితే దానివల్ల జరిగే అనర్థాలను అరికట్టటానికి అవకాశముంటుంది. మా కర్నూలులో ట్రీట్‌మెంట్ ప్లాంట్ లేకపోవటం వల్ల మురుగు నీరంతా నగరం చుట్టుపక్కల ప్రవహించే హంద్రీ తుంగభద్ర నదుల్లో కలిసిపోయి మొత్తం గ్రౌండ్ వాటర్ అంతా కలుషితమైపోతున్నది. అందువల్ల దయచేసి మంత్రి గారు ఈ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ఏర్పాటు గురించి చెప్పాలని కోరుతున్నాను.

ఉ.10.20

MR. SPEAKER : I think we need to have some classes on the Question Hour. క్వశ్చన్ అవర్‌లో ఏవిధంగా ప్రశ్నలు అడగాలి, ఎలా దాన్ని పూర్తి చేసుకోవాలో తెలుసుకోవాలి. This is not the way. If everybody gives a big speech in Question Hour it becomes very difficult. క్వశ్చన్

అవర్‌లో ప్రశ్నకు జవాబు వస్తుంది. అదే విధంగా ఉపప్రశ్నలకు సంబంధించి స్పెసిఫిక్‌గా అడిగితే మంత్రిగారి నుండి సమాధానం వస్తుంది, ఆ ప్రశ్నకు ఏదైనా న్యాయం జరుగుతుంది గానీ ప్రతి ఒక్కరూ మాట్లాడేటప్పుడు దాని వివరణ, చరిత్ర చెబుతూపోతే It will be very difficult because, there are other occasions to debate. Question Hour has to be very specific.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఏడు మున్సిపాలిటీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభించారు, ఇంకా ఏడు మున్సిపల్ కార్పోరేషన్స్‌లో చేయవలసివుంది, అవి ఏవి అని వారు అడిగారు. అవి – నిజామాబాదు, కరీంనగర్, కర్నూలు, అనంతపూర్, వరంగల్, తిరుపతి, కాకినాడ . వీటిల్లో కూడా 2014 సంవత్సరం నాటికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రారంభించి పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉంది. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ప్రతి పట్టణంలో కూడా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం వుంది. కాని చాలా ఖర్చుతో కూడుకున్న విషయం అది. అంతేగాకుండా నీటి వనరులు కూడా వుండాలి. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వేయాలంటే ఆ పట్టణాల పరిస్థితులనుబట్టి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలో ఆ మురుగు, వేస్ట్ వాటర్ పోవడానికి వాటర్ కూడా ఉండవలసిన అవసరం వుంది. ఆవిధంగా అవకాశం ఉన్నపుడే ఆ నగరాలు, పట్టణాలలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. దాన్ని కూడా పరిశీలిస్తున్నాం . వారు చెప్పినట్లుగా ప్రతి పట్టణంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం . దానికి కావలసిన నీటి వనరులు, ఆర్థిక వనరులు లభ్యంగా ఉండాలి. వీటన్నింటినీ పరిశీలన చేస్తున్నాం . ముందుగా కార్పోరేషన్స్ అన్నింటిలో కూడా 2014 సంవత్సరం నాటికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ తప్పకుండా ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉందనే విషయాన్ని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : Question No. 7578 has been answered already. Question No. 6964 Minister for Panchayat Raj.

## పంచాయితీరాజ్ వ్యవస్థ స్ఫూర్తిని కాపాడుట

ప్రశ్న నెం. 138(6964)

సర్వశ్రీ టి. దేవేందర్ గౌడ్, నాగం జనార్ధన్ రెడ్డి (నాగర్ కర్నూలు), ఇ. దయాకర్‌రావు, సిహెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం), సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల), పి. రంగనాయకులు – గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలోని ఆయా గ్రామాలలో ప్రజాస్వామ్యయుగా ఎన్నికైన సర్పంచులు ఉన్నప్పటికీ, అభివృద్ధి పనులు, సర్వశిక్షా అభియాన్ పనులు, ఇందిరమ్మ గ్రామాలలో ఇందిరమ్మ చెరువులకు సంబంధించిన పనులను నిర్వహించడానికి సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తూ ఎంఎస్ నెం 350 జీ.ఓ. తో సహా అనేక జీ.ఓ . లను పంచాయతీరాజ్ శాఖ జారీ చేసిన విషయం వాస్తవమేనా?

బి) సమన్వయ కమిటీలను సంబంధిత సర్పంచును సంప్రదించి, ఇన్‌ఛార్జ్ మంత్రిచే ఆమోదింపబడిన మీదట ఏర్పాటు చేయాలి అని స్పష్టంగా నిర్దిష్టపరచి, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు విరుద్ధంగా అనేక జిల్లా పరిషత్ సిఓ లు నిబంధనలను ఉల్లంఘించి స్థానిక శాసనసభ్యులతో సంప్రదించి సమన్వయ సంఘాలను ఏర్పాటు చేయవచ్చునని సర్క్యులర్లను జారీ చేసిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

ఇ) రాజ్యాంగ స్ఫూర్తిని, పంచాయతీరాజ్ వ్యవస్థ స్ఫూర్తిని పరిరక్షించడానికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆయా జీఓ ల అంశాన్ని తిరిగి పరిశీలిస్తుందా?

ఈ ) అయితే, నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలను తీసుకున్న అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి?

**పంచాయతీరాజ్ శాఖా మంత్రి( శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి ) ః**

అ) పంచాయతీరాజ్ వ్యవస్థ స్ఫూర్తికి అనుగుణంగా, ఇందిరమ్మ కార్యక్రమం క్రింద వివిధ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన సర్పంచ్ ఛైర్‌పర్సన్‌గా గ్రామస్థాయి అమలు కమిటీని ఏర్పాటు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులను జారీ చేసింది.

ఆ) లేదండీ

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

డా. యన్. జనార్థన్ రెడ్డి ః అధ్యక్షా, మంత్రిగారు 'ఎ' ప్రశ్నకు సమాధానం ఇస్తూ, పంచాయతీరాజ్ వ్యవస్థ స్ఫూర్తికి అనుగుణంగా, ఇందిరమ్మ కార్యక్రమం క్రింద వివిధ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన సర్పంచ్ ఛైర్‌పర్సన్‌గా గ్రామస్థాయి అమలు కమిటీని ఏర్పాటు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. ఈరోజు INDIRAMMA -Integrated Novel Development In Rural Areas and Model Municipality Areas గురించి చెబుతున్నారు వీళ్లు, అసలు దీని ఆబ్జెక్టివ్స్ ఏమిటి? The objective of this programme is to saturate the basic needs in all the villages and Municipal areas over a period of 3 years in respect of the identified activities. ఆ ఐడెంటిఫైడ్ యాక్టివిటీస్ ఏమిటి? Identified activities are Housing, drinking water supply, sanitation, individual sanitary latrines and drainage system, link roads, power connections, health services including HIV/AIDS awareness/prevention, ICDS primary education, pension. ఈ విధంగా కొన్ని అంశాలను ఐడెంటిఫై చేశారు. వీళ్లు ఒక జీ.ఓ. జారీ చేశారు సార్. గ్రామాలలో ఎన్నికైన సర్పంచులన్నారు, వార్డ్ సభ్యులున్నారు, ఎంపిటిసి సభ్యులున్నారు. మంత్రిగారేమో 73 వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తిగా అని చెబుతున్నారు. అన్నింటికీ రాజీవ్‌గాంధీగారి పేరు తీసుకుంటున్నారు. అక్టోబర్ 28, 2005 నాడు 360 జీ.ఓ. జారీ చేశారు, దీని ప్రకారం అధికారులకు బెనిఫీషియరీస్‌ను సెలెక్ట్ చేసే అవకాశం వుండేది. అయితే దాన్ని మోడిఫై చేస్తూ 31.8.2006 నాడు జీ.ఓ. నెం . 350 ను జారీ చేశారు. అందులో Government after careful consideration hereby order for reconstitution of the village level implementation Committee.ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన సర్పంచు ఉండగా, ఎంపిటిసి వుండగా, జడ్‌పిటిసిలుండగా In supersession of the Orders issued vide G.O. cited above in the following composition. ఆ కాంపోజిషన్ ఏమంటే... Sarpanch is the Chairperson, one member of the Rajiv Yuvashakti group, one member of the women SHG groups, three local persons having interest in developmental activities. ఎన్నికైన వార్డ్ మెంబర్స్ గానీ, ఎంపిటిసి లు గాని సభ్యులుగా లేకుండా ఎవరో ముగ్గురు developmental activities లో ఇంట్రస్ట్ ఉన్నవాళ్లను వేశారు . దీనికి నిబంధనలు గానీ, కొలమానాలు గానీ ఏమైనా వున్నాయా? ఈ 350 జీఓ 73 వ రాజ్యాంగ సవరణకు పూర్తిగా విరుద్ధంగా వుంది. Three local persons having interest in developmental activities and Village Secretary as the Member- Convenor గా ఉన్నారు. సర్పంచులను ఎక్కడా కూడా కన్‌సల్ట్ చేయకుండా, ఎక్కడా కూడా ఎంపిటిసి లకు స్థానం లేకుండా

కేవలం వారి స్వార్థం కోసం, ఈ ప్రభుత్వం ముందున్న జీఓకు అమెండ్‌మెంటు తీసుకొచ్చి జీ.ఓ నెం . 350 ను జారీ చేసింది. బెనిఫిషియరీస్‌ను ఈ కమిటి సెలెక్ట్ చేస్తుందట, దాన్ని తీసుకొనిపోయి గ్రామసభలో పెట్టి చదివి వినిపిస్తారట . ఎక్కడా కూడా గ్రామసభలు సక్రమంగా జరగడం లేదు . ప్రభుత్వంలో ఇంట్రస్ట్ వున్న కొంతమంది అక్కడ కూర్చుని ఈ బెనిఫిషియరీస్ లిస్టును తయారుచేస్తున్నారు. న్యాయంగా, ధర్మంగా అర్హత వున్న వారిని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ఒక రాజకీయ ఉద్దేశ్యంతో ఈ లోకల్ బాడీస్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా వుంది ఈ జీ.ఓ. తక్షణమే ఈ జీ.ఓ ను ఉపసంహరించుకుంటారా అని మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, ఇందులో రెండు విభాగాలున్నాయి. బెనిఫిషియరీస్‌ను గ్రామసభే సెలెక్ట్ చేస్తుంది. గ్రామసభ ఆమోదం పొందిన తర్వాతే ఆ సెలెక్షన్ పూర్తయినట్లు . అయితే ఈ కమిటీలను వేసే ఉద్దేశ్యం బెనిఫిషియరీస్‌ను సెలెక్ట్ చేయమని కాదు. ఇది చాలా పెద్ద కార్యక్రమం, పది లక్షల ఇళ్ళు కట్టే కార్యక్రమం, దానికి మెటీరియల్ కావాలి, మెనూ కావాలి. వీటిని సమన్వయపరచి ఆ కార్యక్రమాలు సక్రమంగా జరపడానికే ఈ కమిటీలు పెట్టారు తప్ప బెనిఫిషియరీస్‌ను సెలెక్ట్ చేయడానికి కాదు. కోఆర్డినేషన్ చేసి, వేగవంతంగా, సమర్థవంతంగా ఈ ఇందిరమ్మ కార్యక్రమాన్ని పూర్తి చేయాలనే ఉద్దేశ్యమే తప్ప బెనిఫిషియరీస్‌ను సెలెక్ట్ చేయడానికి కాదని గౌరవ సభ్యులకు మళ్లీ మళ్లీ మనవి చేస్తున్నాను. దీంట్లో కూడా సర్పంచులు Chairmen గా, ఎంపిటిసి లు మెంబర్స్‌గా వున్నారు. 73, 74 రాజ్యాంగ సవరణలకు ఎక్కడా వ్యతిరేకంగా లేదు. బెనిఫిషియరీస్‌ను సెలెక్ట్ చేసే కార్యక్రమాన్ని గ్రామ సభే చేస్తుంది. తొందరగా, వేగవంతంగా, సమర్థవంతంగా, మంచి క్వాలిటీతో ఈ కార్యక్రమాలు జరపడానికి ఈ కమిటీలు పెట్టారు తప్ప మరొకటి కాదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.
ఉ.10.30

డా.ఎన్. జనార్థన్ రెడ్డి: మంత్రిగారిని వారు ఇచ్చిన జి.ఒ. నెం .19 తేది. 17.1.2007 దానిలో పేరా నెం .4 చదివి వినిపిస్తాను. The selection of the beneficiaries for the individual benefit schemes like pensions, housing, ISLES constructions should be started from 16.2.2007. The Village Level Committee will be primarily responsible for the selection of the beneficiaries. * ★★ ఈ రోజు సభను తప్పుదోవ పట్టిస్తారా?

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: ఆయన గొంతు చించుకుంటున్నాడు. ఇక్కడ సబ్జక్ట్ ఏమిటి? పేదవాడికి whether he is Telugu Desam or Congress, whether he is Reddy or S.C, whether he is S.C or Naidu - we never bothered about it. వాళ్ల వాళ్లను, వాళ్లు సెలెక్ట్ చేసుకున్నారు. నిజం చెప్పాలంటే, There is no selection at all. If he is below the poverty line he will get that benefit. వాళ్లు సమాధానం చెప్పుకోవాలి. మమ్మల్ని అడుగుతారా?

(టిడిపి సభ్యులు వెల్ వద్దకు వచ్చి అంతరాయం కలిగించసాగారు. )

MR. SPEAKER: You have raised. Will you please sit down? The House cannot go on like this. I request the Members to take their seats. Now, Janardhan Reddy garu, you have raised a couple of issue on this question. You have raised certain doubts. Now, the Minister has replied to it. He has mentioned one thing. He says it is

---

* Expunged as oredered by the Chair

totally saturation programme. If you have any doubts on that and if you have any specific things you please narrate them. If you have any instances to quote kindly quote.

(టిడిపి సభ్యులు తమ తమ సీట్లలో కూర్చున్నారు.)

(కాంగ్రెసు సభ్యులు డా.ఎన్.జనార్ధన్ రెడ్డిని ఉద్దేశించి బియ్యం బియ్యం అని అన్నారు. )

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః సర్, ఇది మంచిగా ఉందా సార్? మర్యాదగా ఉందా? పదిసార్లు చెప్పాను. నేను ప్రశ్న అడుగుతున్నాను.

(కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: Janardhan Reddy garu, you are asking with my permission. Please continue.

(Interruptions)

MR. SPEAKER: Please sit down. You please sit down. P. Sashidhar Reddy, you please sit down. You first sit down. Please sit down. Will you please sit down? ప్లీజ్ కూర్చోండి కొండారెడ్డిగారు. Let me come to your rescue. I am here to sort out. I will clarify all your doubts. You please sit down. P. Sashidhar Reddy, please sit down.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (సనత్‌నగర్)ః ఆయన సారీ చెప్పాలి.

MR. SPEAKER: You first sit down. Janardhan Reddy garu, during the question-hour you have raised certain supplementary questions. మినిస్టరుగారు దానికి సమాధానం ఇచ్చారు. When you are not satisfied and when you wanted another opportunity you are given one more opportunity to raise your supplementaries. దానికి మొత్తం వివరణ ఇచ్చారు. రెండవసారి మాట్లాడేటప్పుడు I asked you to please raise specific question. You confine yourself to any specific question. The Minister also will confine to the main question. Supplementaries related to the main question only will be answered. During the course of speaking whether it is from this side or that side if anything unparliamentary goes it will be straight away not only expunged but the Members have to be careful in their expressions. Now, this is also said. This applies to the entire House. Kindly be more restraint while you are speaking. If you want to make any allegations you can provided you serve a notice. So, confine yourself to the main question please.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః నేను అన్‌పార్లమెంట రీ వాడలేదు. 73వ అమెండ్‌మెంట్‌కు దాని యొక్క స్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. ఇది రాజ్యాంగ విరుద్దము. ఈ కమిటీని వేయడం వల్ల గ్రామ పంచాయితీలు పూర్తిగా నిర్వీర్యం అవుతాయి.

MR. SPEAKER: Are you opposing the Committees?

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః బెనిఫిషియర్సును సెలెక్ట్ చే సే బాధ్యతను ఈ కమిటీలకు ఇస్తే గ్రామ పంచాయితీలు ఎందుకు? సూపర్‌వైజ్ చేయాలంటే గ్రామపంచాయితీల పాత్ర ఏమి ఉంటుంది?

బెనిఫిషియర్సును సెలెక్షన్ కమిటీ మానిటరింగ్ చేయాలంటే ఇక గ్రామపంచాయితీలు ఎందుకు? మీరు ఈ 350 జి.ఒ.ను విత్‌డ్రా చేసుకుని పూర్తి అధికారాలు గ్రామ పంచాయితీలకు ఇవ్వాలి. బెనిఫిషియర్స్ సెలెక్షన్స్ కమిటీ మెంబర్స్ సెలక్షన్‌కు సంబంధించి సర్పంచ్‌ల ప్రమేయం లేకుండా జరిగినట్టు. అధికారపార్టీ సభ్యులు చెప్పిన విధంగా ఈ రాష్ట్రంలో నడుస్తుంది. మేము దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. రాజ్యాంగవిరుద్దమైన జి.ఒ.350ని విత్‌డ్రా చేసుకుంటారా, లేదా? మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

(Interruptions)

MR. SPEAKER: You have made your point enough. Sashidhar Reddy, you cannot continue like this. ఇప్పటికి మూడు , నాలుగు సార్లు చెప్పాను. Now, that is enough. Please be quiet now.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి: అధ్యక్షా, ఆయన కన్‌ఫ్యూజ్ అవుతున్నాడు. బెనిఫిషియర్స్ సెలెక్షన్ అనే మాట కేవలం గ్రామసభ చేసే కార్యక్రమం . వీళ్లు ఇక్కడ జి.ఒ. 350లో ఏముందంటే ఈ ప్రభుత్వానికి ఈ సంవత్సరం 20 లక్షల ఇళ్లు కట్టాలనే దానితో మేము మొదలు పెట్టాము. దీనికి కావలసిన సామాగ్రి సమకూర్చుకోవాలంటే కొంత అస్పష్టంగా ఉంది. లేబర్ దొరకడం లేదు. ఈ కార్యక్రమం వేగవంతంగా జరపడానికి ఈ కమిటీ వేశాము. తప్ప సెలక్షన్ గురించి కాదు. దయాకర్, మా వాళ్లు లేస్తే కూర్చోమని చెప్పాను. ఇది మంచి సబ్జక్ట్. అందరూ తెలుసుకోవలసిన సబ్జక్ట్. దీనిలో గ్రామసభలో వారి ఊరిలో ఎంత మంది పేదవారున్నారు? బిలోది పావర్టీలైన్‌లో ఉన్న ప్రతి పేదవాడికీ ఇల్లు ఇప్పించే కార్యక్రమం . ఎప్పుడు ఏ రాష్ట్రంలో జరగని విధంగా 20 లక్షల ఇళ్లు శాంక్షన్ చేసి ఈ రోజు కడుతున్నాము. కులంతో, పార్టీతో సంబంధం లేదు. వారు ఎస్‌సి, ఎస్‌టి, ఒసి అని లేదు. పేదవాడు అనే నిర్వచనానికి అందే వ్యక్తి ఎవరైనా సరే ఇవ్వాలి. పది లక్షల పెన్షన్స్ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. దేశంలో ఏ ఒక్క రాష్ట్రమైన రు.200 ఇచ్చారా? వాళ్లు ఇవ్వలేదని అనలేదు. వారు పెన్షన్సు, ఎన్ని యిచ్చారు? ఎన్ని ఇళ్లు ఇచ్చారు? వాళ్లు రు.75 లు ఇస్తే మేము ఈ రోజు రు.200 ఇస్తున్నాము. టిడిపి, సిపిఐ, సిపిఎమ్, బిజెపి అన్ని పార్టీల వారికి కూడా ఇస్తున్నాము. మేము ఎప్పుడూ ఎమ్‌ఎల్‌ఏకి డిస్క్రిషన్ ఇవ్వలేదు. ఏ పేదవాడికి అయినా ఎక్కడైనా అన్యాయం జరిగి ఉంటే చెప్పండి.
ఉ.10.40

ఎవరు పేదవాడు వచ్చినా సరే, లేదు ఎక్కడైనా అన్యాయం జరిగిందా, బీదవాడికి ఇవ్వలేదా చెప్పండి? ఈ రోజు మా ఆఫీసర్స్‌కు చెప్పడానికి మేము సిద్ధముగా వున్నాము. వాటిని ఇంక్లూడ్ చేయడానికి సిద్ధముగా వున్నాము. మాకు వున్నటువంటిది ఒకటే. ఎప్పుడు గాని, ఏ పేదవాడు కూడా మాకు నిలువ నీడ లేదనే మాట రాకూడదు. ఏ పేదవాడు గాని, అరవై అయిదు సంవత్సరములు పైబడిన వాడు ఎవడైనా సరే, నాకు పట్టెడన్నం లేదు, అన్నం లేక చచ్చాననే మాట రాకుడదనే ఉద్దేశ్యముతో ఈ ప్రభుత్వం చేసేటప్పుడు, అధ్యక్షా ఇరవై లక్షల ఇళ్లను శాంక్షన్ చేశాము. But అన్నీ కంప్లీట్ కాలేకపోతున్నాయి. ఎందుకు కాలేదు? మాకు మెటీరియల్ దొరకడం లేదు. ప్రభుత్వం డబ్బు ఇవ్వడానికి సిద్ధముగా వుంది. మనుషులు లేరు, వాటిని కట్టేటటువంటి శ్రామికులు లేరు. వీటన్నింటినీ సమన్వయపరచి ఇంటరెస్ట్ వున్నవారు, ఆ గ్రామం మీద ఇంటరెస్ట్ వున్న వారు సర్పంచ్ గారి ఆధ్వర్యం క్రింద కోఆర్డినేషన్ కమిటీ తప్పని, This is not the Selection Committee. ఆ స్ఫూర్తికి ఎక్కడా కూడా విరుద్ధంగా లేదు. ఈ కార్యక్రమం వేగవంతముగా, సమర్థవంతముగా, పటిష్టంగా తయారుచేయడానికి తప్ప Not for the selection.

MR. SPEAKER: The last Question No. 135(7151) has been postponed at the request of the Member.

(Interruptions)

That is enough. I am sorry. No more on this now. It is enough. No more on this. It is already 10.40 A.M.

(Interruptions)

Do you want to register your protest? Yes. Please complete now. Others to please sit down. Janardhan Reddy garu, you register your protest.

డా. యన్. జనార్ధనరెడ్డి ః ఒక్కటి సార్ ఇక్కడ. సార్ మేము మంత్రిగారికి .......

( అంతరాయం )

MR. SPEAKER: You please register your protest.

SRI D. SRINIVAS: Before they protest I would like to make an appeal to them.

MR. SPEAKER: He wants to make an appeal.

SRI D. SRINIVAS : Sir, one thing. దయచేసి మిస్అండర్‌స్టాండిగ్ వద్దు. వారి అధికారాలు నిర్వీర్యం చేయాలనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి లేదు. గ్రామ సర్పంచ్ అధ్యక్షతన ఒక పర్యవేక్షణ కమిటీ వేయడం జరిగింది. ఈ పర్యవేక్షణ కమిటీ పనుల యొక్క సూపర్‌విజన్‌లో భాగంగా దానితోబాటు గ్రామ సభను సరియైన రీతిలో జరిగి గ్రామ సభలో బెనిఫీషరీస్‌ను సెలక్షన్ కరెక్టగా జరిగే రకంగా పర్యవేక్షించే బాధ్యత తప్ప వాళ్లు సెలక్షన్ చేసే సమస్య లేదు. ఈ రోజు రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం ప్రతి అర్హుడికి ఈ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యముతో ఏదైతే పెద్దయెత్తున కార్యక్రమాలు చేపట్టారో ఓర్వలేక దానిలో తప్పులు పట్టే ప్రయత్నం చేస్తున్నారు. Kindly let them co-operate and take advantage of this programme.

MR. SPEAKER: Before you begin. Janardhan Reddy garu, now the issue is closed. Now, you can only register your protest. Now, there is no more on this.

Dr.N. JANARDHAN REDDY: Sir, let them withdraw the G.O.

MR. SPEAKER: As far as the question of withdrawing the G.O, Minister garu, are you willing to withdraw the G.O?

SRI J.C. DIWAKARA REDDY: I am not ready.

( అంతరాయం )

( జీవో యంయస్ నెం.19ను విత్‌డ్రా చేయాలని తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు నినాదాలు చేయసాగారు )

MR. SPEAKER: Janardhan Reddy garu, the matter is very clear. If you want to register your protest you kindly register your protest. The issue is now closed. మీరు మాట్లాడండి. You register your protest. The Minister has made his stand clear. If you

want to register your protest you register your protest. మీ నిరసన తెలపాలంటే You can take the course of action and thereafter, no more after this.

Dr.N. JANARDHAN REDDY: Sir, let me say. మంత్రిగారికి నేను క్లియర్‌గా చెప్తానండి. ఈ జీవో 350 తరువాత G.O. Ms. No. 19 dated 17.1.2007 ఇస్యూ చేశారో, దానిలో సెకండ్ పేరాలో The constitution of the Village Level Implementation Committee and Monitoring Committee as per the provisions of the G.O. Ms. No. 350, P.R & R.D (RWS-III) Department dated 31.8.2006 will, also, be completed by 8th February, 2007 duly taking the approval of the District In-charge Minister. సార్, గ్రామ పంచాయితీకి, డిస్ట్రిక్ట్ ఇన్‌ఛార్జ్ మినిస్టరు గారికి సంబంధము ఏమిటి? Necessary orientation programmes for the Village Level Committee regarding the objectives of the programmes and process to be followed for identification of gap in respect of the selected activities should be taken up at the District Mandal Level through the district resource persons who have been trained by AMR. The orientation programme should be completed by 15.2.2007. మంత్రిగారు తప్పు దోవ ఎట్లా పట్టిస్తున్నారంటే The selection of the beneficiaries for the individual benefit schemes like pension, housing, ISLES constructions should be started from 16.2.2007. The Village Level Committee will be primarily responsible for the selection of the beneficiaries. However, the officials of the concerned Departments should assist the Committee in this exercise.

MR. SPEAKER: Yes. You register your protest.

డా. యన్. జనార్థన రెడ్డి : ఒక్క నిమిషం సార్. క్లియర్‌గా ఈ సెలక్షన్ కోసం అఫీషియల్స్ కూడా సెలక్షన్ చేయమంటే సార్, పంచాయితీ రాజ్ శాఖా మంత్రి గారికి తెలిసివుండాలి. సబ్-కమిటీని ఏర్పాటు చేసుకొనే అధికారం గ్రామ పంచాయితీకి వుంది. అటువంటి గ్రామ పంచాయితీని నిర్వీర్యం చేస్తూ, క్లియర్‌గా చెప్పాలి. ఏ విధంగా ఈ మంత్రిగారు జోక్యం చేసుకుంటారు.

( అంతరాయం )

కేవలం వారు లోకల్ బాడీస్‌ను సర్వనాశనర చేశారు ఈ రాష్ట్రం లోపల, వీరి యొక్క పరిపాలనలో ఎక్కడా కూడా ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసే పరిస్థితులు వున్నాయి. మంత్రిగారిని సమాధానం చెప్పమని అడుగుతున్నాను. గ్రామ పంచాయితీలో కమిటీలు వేసుకునే అధికారం గ్రామ పంచాయితీకి వుందా? అటువంటి కమిటీని జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగారు ఎట్లా వేస్తారని మంత్రిగారిని అడుగుతున్నాను.

MR. SPEAKER: Now, the matter is closed. Minister garu, one minute. The issue is closed. Have you completed your protest Janardhan Reddy garu? The matter is closed. The matter is closed. There is no question. The matter is closed. Janardhan Reddy garu, the matter is closed. The Government has made its stand very clear on the G.O.

(Interruptions)

( ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.19ను రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ సభ్యులు నిలబడి నినాదాలు చేయసాగారు )

You listen to me. You please listen to me.

SRI J.C. DIWAKARA REDDY: Kindly allow me to read one sentence only.

MR. SPEAKER: Now, you wanted. Will you please listen to me? Minister garu, I will come back to you. Janardhan Reddy garu, now, the Government stand is that they will not withdraw the G.O. You have registered your protest. If you have not registered your protest you please register your protest. If you have nothing to protest I will take up the SNQ. Next, SNQ. No more on this. Either you protest. Their stand is very clear.

(Interruptions)

I am sorry. You cannot compel like that. The matter is closed. Narasimhaiah garu, now, the question here is very simple.

SRI J.C. DIWAKARA REDDY: Sir, allow me to read only one sentence.

MR. SPEAKER: One minute. Minister for Panchayathi Raj.

SRI J.C. DIWAKARA REDDY: Please allow me to read one sentence. This is G.O Ms. No. 19 dated 17.1.2007. Para 4. The selection of the beneficiaries for the individual benefit schemes like pensions, housing, Isles constructions should be started from 16.2.2007. The Village Level Committee will be primarily responsible for the selection of beneficiaries. However, the officials of the concerned departments should assist the Committee in exercising. The MPDO concerned will be responsible for taking up this exercise. అధ్యక్షా, చాలా క్లియర్‌గా వుంది. Beneficiaries' selection will be done only through Gram Sabha.

ఉ. 10.50

ఈ కమిటీ ఏమిటి? ఈ కమిటీ వాళ్లు బెనిఫిషరీస్‌ను సెలక్ట్ చేసిన తరువాత వాళ్లు సరిగ్గా కట్టుకుంటున్నారా లేదా, కొంత మందికి మెటీరియల్ అందని పక్షాన, కొన్ని చోట్ల లేబర్ దొరకని పక్షాన ....

మిస్టర్ స్పీకర్: గ్రామాలలో లబ్ధిదారుల సెలక్షన్ గ్రామసభ చేస్తుంది. You are very clear on that.

SRI J.C.DIWAKAR REDDY: Yes. This is very clear.

MR. SPEAKER: The matter is very clear.

SRI J.C.DIWAKAR REDDY: After the list of beneficiaries is completed, it should be placed in the Gram Sabha for authentication. ఎక్కడ చూసినా ఏమి లేదు.

(INTERRUPTIONS)

సార్, గ్రామసభ సెలక్ట్ చేస్తుంది. గ్రామసభ సెలక్ట్ చేసిన దాంట్లో అక్కడ సమర్థవంతంగా పనులు జరుగుతున్నాయా లేదా అనేది చూడడం వరకే ఈ కమిటీ యొక్క బాధ్యత. ఈ కమిటీని అపాయింట్ చేసేది మినిస్టర్ గారు. మినిస్టర్ గారు దానిని చేస్తారు తప్ప ఈ కమిటీకి ఎక్కుడ కూడా బెనిఫిషరీస్‌ను సెలక్ట్ చేసే కార్యక్రమం చెయ్యదు. వీళ్లు కూడా ఆ గ్రామసభలలో పాల్గొంటారు తప్ప ఆ గ్రామసభ చేసే దానికి అడ్డం పెట్టడానికి వీలు లేదు. ఎవరికైనా న్యాయం జరగడం లేదనుకుంటే, అనర్హులను ఎవరినైనా సెలక్ట్ చేశారంటే ఇంటర్‌ఫియర్ అవ్వడానికి ఉంటుంది. తప్పులు జరిగితే, తప్పులు జరుగుతున్నాయని చెప్పడం వరకే ఉంది ఈ కమిటీ.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మంత్రి గారు చదివిన జి.ఒను ఒకసారి తమరు చూడండి. మరీ కళ్లు ఉండి చూడలేనట్లు మనస్సు ఉండి ఆలోచించలేని పద్ధతులు వద్దు. మంత్రి గారు గుర్తిస్తారు, మంత్రి

గారు ఫైనల్ చేస్తారనే సారంశం ఈ జి.ఒలో ఉందా లేదా? డి.ఆర్.సి మీటింగ్ అయ్యింది, మా జిల్లా ఇంఛార్జ్ మంత్రి గారిని అడగండి. ఆ జి.ఒని డి.ఆర్.సి మీటింగ్‌లో పెట్టి, తీర్మానం చేసి నిలదీసిన పరిస్థితి ఉంది. ఒక్కసారి మనం అలోచించకపోతే ఎట్లా? వారు గోటితో కాటు పెడితే నువ్వు గొడ్డలితో స్థానిక సంస్థల అధికారాలను నరికేస్తున్నావు. ఇది దుర్మార్గమైన చర్య. ఇందిరమ్మ స్ఫూర్తిని మేము కాదనడం లేదు. అధికారాలు, మేము బదలాయిస్తున్నామని చెప్పారు. మంత్రి గుర్తించేది ఏమిటి, మంత్రి ఫైనల్ చేసేదేమిటని మేము అడుగుతున్నాము. ఏ అధికారి చెప్పాడు? రాతపూర్వకంగా చెప్పారు, జి.ఒలు ఇచ్చారు. ఇంతకంటే ఏమి లేదు. గ్రామ పంచాయతీ లేని ఎడల ఏ రకమైన తప్పిదము, బాధ్యతారాహిత్యం ఇంకొకటి లేదు. ఎం.పి.టి.సి మెంబర్ ఎందుకు ఉంటాడు? మొత్తం విలేజ్ ఓట్లతో వచ్చాడు కదా. ఎం.పి.టి.సిని మెంబర్‌గా పెట్టారా, ఎప్పుడు పెట్టారు. మంత్రి గుర్తిస్తాడు, మంత్రి ఫైనల్ చేస్తాడని ఈ జి.ఒ సారాంశం. ఈ జి.ఒ సారాంశం అది కాదంటే నేను రేపు రాజీనామా చేస్తాను, వారు సిద్ధంగా ఉన్నారా రాజీనామా చెయ్యడానికి చెప్పమనండి. వారు గోటితో కాటు పెడితే గొడ్డలితో స్థానిక సంస్థల అధికారాలను నరికేస్తున్నారు. ఇంతకంటే కిరాతకం లేదు. చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే పరిస్థితి ఉంది. ఇళ్లు కట్టడానికి, కూలీలను తీసుకురావడానికి గ్రామ పంచాయతీ అంట. సర్పంచ్ ఇళ్లు కట్టడానికి కూలీలను తీసుకొస్తాడా అనేది మా జానారెడ్డి గారిని అడిగితే చెబుతారు. వాళ్లను మొబిలైజ్ చెయ్యాలంట ! ఏమి మొబిలైజ్ చేస్తారు? మంత్రి గారిచ్చిన జి.ఒ పూర్తిగా స్థానిక సంస్థల అధికారాలకు గొడ్డలిపెట్టుగా మారింది. మా జిల్లా పరిస్థితి అది. ఎందుకయ్యా ఇది చేస్తున్నావు అంటే మంత్రి చేశారు అంటున్నారు. ఈ జి.ఒ ఒకరకమైన మొర, ఛైర్మన్ గారిది మరొక రకమైన మొర. వారి మొరలతో చచ్చిపోతున్నాము. ఒక విషయంలో మిమ్మల్ని అప్రిషియేట్ చేస్తున్నాము. ఏ పార్టీ అనకుండా ఇళ్లు ఇస్తున్నారు దానికి నేను ఒప్పుకుంటున్నాను. కాని, పేదవాడికి రావడం లేదు. పెద్ద వాడు కట్టుకుంటున్నాడు, పేద వాడు కట్టుకోలేకపోతున్నాడు. ఇళ్లు ఇచ్చే దగ్గర అందరికీ ఇస్తున్నారు. కాని, పెన్షన్లు ఎవరికి వస్తున్నాయో చూడండి.

(మైక్ కట్ చేశారు)

మిస్టర్ స్పీకర్ : హరీష్‌రావు గారు ! ఇప్పుడు మీ నిరసన తెలపండి.

(సి.పి.ఐ. (యం) పార్టీ సభ్యులచే అంతరాయం)

ఏమిటండీ మరి. What is this? ఇది క్వశ్చన్ అవర్. If you want a discussion, I will go for it. What is this? You please sit down.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, మేము అంతో, ఇంతో వేడెక్కుతాము. తమరు మాత్రం వేడెక్కొద్దు. మంత్రి గారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, ఈ సీట్‌లో కూర్చున్నప్పుడు అన్న మాటలు నా మనసులో ఇంకా తిరుగుతున్నాయి. ఎందుకని ఆ మంత్రి అంత తొందరగా మారిపోయాడో తెలియదు. వారికి ఉన్నటువంటి మేధాసంపదను క్రోడీకరించి ఈ జి.ఒ తయారు చేసి ఉంటే అధికారులకు ఒకసారి చెప్పమనండి. రాజ్యాంగ సవరణ 73కు పూర్తిగా వ్యతిరేకంగా ఉందని చెప్పమనండి, సవరించడానికి ప్రయత్నం చెయ్యమనండి. చేసిన తప్పులను సరిదిద్దుకోమని చెబుతున్నాము, అది కూడా చేత కాదా? మంత్రి గారు జి.ఒ తీసే ముచ్చటే లేదు. మేము ఇలాగే ఉంటామంటే ఎట్లా? ఈ విధంగా కొట్టుకు తినడానికి అయితే ఇందిరమ్మ రాజ్యం ఎందుకు? ఇందిరమ్మ పేరుతో కొట్టుకు తినడానికి గ్రామాలు ఎందుకు? ఆ పద్ధతి పెట్టకండి. ఇందిరమ్మ పేరుతో వికాసం రావాలి. ఇది సత్ పరిపాలన క్రిందికి రాదు. ఇది దుష్పరిపాలన క్రింద ఉంది. ఈ దుష్పరిపాలనను అర్థం చేసుకోమని చెబుతున్నాము. ఇక్కడ అంటే, ఎండిపోయి గొడవ చేస్తున్నారు.

ఇప్పటికైనా ఈ జి.ఒను ఉపసంహరించుకొని అందరికీ అవకాశం వచ్చే విధంగా ఉండకపోవడం బాధాకరం. ఈ అంశం పై ఒకసారి పున : పరిశీలన చెయ్యాలని మంత్రి గారిని కోరుతున్నాము.

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, ఈ 350 జి.ఒ పంచాయతీ రాజ్ వ్యవస్థకు పూర్తిగా విరుద్ధమైనది. ఈ జి.ఒ అవినీతిని మరింత ప్రోత్సహించే విధంగా ఉంది. నా నియోజకవర్గంలో కమిటీ సభ్యులుగా ఏర్పడ్డవాళ్లు ఇంటికి 2500 రూపాయలు, పెన్షన్‌కి 500 రూపాయలు ఇప్పటికే వసూలు చేస్తున్నారు. ఈ జి.ఒను రద్దు చెయ్యాలి. ఈ జి.ఒ కేవలం అవినీతిని ప్రోత్సహించే విధంగా ఉంది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు, పచ్చ చొక్కాల వారికే పనులు, పచ్చ చొక్కాల వారికే ఉపాధి హామి పథకం ఇచ్చారని అని అన్నారు. ఇవ్వాళ వీళ్లు చేస్తున్నది ఏమిటి? ఆదర్శ రైతుల పేరు మీద కాంగ్రెస్ కార్యకర్తలను సెలక్ట్ చేస్తున్నారు. ఉపాధ్యాయులతో స్కూళ్లలో రాజకీయం చెప్పించి, స్కూళ్లలో కాంగ్రెస్ కార్యకర్తలను సభ్యులుగా నియమిస్తున్నారు. ఈరోజు ఇందిరమ్మ కార్యక్రమంలో కూడా పూర్తిగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సభ్యులుగా చేర్పించి, అవినీతిని ప్రోత్సహించే విధంగా చేస్తున్నారు. నిజంగా పర్యవేక్షించాలనుకుంటే గ్రామసభలు పెట్టమనండి. గ్రామసభలో ప్రజలందరి సమక్షంలో వీళ్లను సెలక్ట్ చెయ్యండి. అంతేకాని, కాంగ్రెస్ కార్యకర్తలను చేర్పించడం ద్వారా వాళ్లకు పట్టిన గతే రేపు మీకు పడుతుంది. జాగ్రత్తగా ఉండమని చెబుతున్నాను. ఇది అవినీతి తప్ప వేరొకటి కాదు. మంత్రి గారు దయచేసి ఉపసంహరిస్తే మంచిది. ఆదర్శ రైతులు గాని ఇందిరమ్మ పథకంలో గాని గ్రామ సభలు పెట్టి ప్రజలందరి సమక్షంలో, ఆ ఊర్లో చదువుకున్న విద్యావంతులు, రిటైర్డ్ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలలో ఉన్న వాళ్ల అందరి సమక్షంలో చేసినట్లయితే మంచి పేరు వస్తుంది లేకపోతే వారికి పట్టిన గతే రేపు మీకు పడుతుంది.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, పంచాయతీరాజ్ వ్యవస్థ స్ఫూర్తికి సంబంధించి 73వ రాజ్యాంగ సవరణకు సంబంధించి మనం 29 అంశాలను అప్పగించవలసిన అవసరాన్ని బట్టి ఈ ప్రభుత్వం కొన్ని అధికారాలను కూడా అప్పజెప్పినప్పటికీ ఇంకా అనేక అధికారాలు అప్పజెప్పవలసిన అవసరం ఉంది. ఈ మానిటరింగ్ కమిటీకి సంబంధించి ఒక రకమైన సమస్య ఏమిటంటే, ఒక అప్రజాస్వామిక పద్ధతిలో ఈ కమిటీ వేసినట్లు సాగుతుంది. సమస్య ఏమిటంటే, సర్పంచ్, ఎం.పి.టి.సి అలాగే సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, రైతు మిత్ర సంఘాలు ఈ విధంగా వాలంటరీ సంఘాలున్నాయి. వాటి నుండి తీసుకొని ... మంత్రి గారు చెబుతున్నారు, ఇళ్లు కట్టడానికి, సేవలు చెయ్యడానికి వాళ్లందరికీ సహకరించే వాళ్లయితే బాగుంటుందనే అభిప్రాయం వెలిబుచ్చారు. దానికి సంబంధించి మానిటరింగ్ చెయ్యడానికి చాలా అవకాశాలున్నాయి. అట్లా చేసుకోడానికి అవకాశాలున్నాయి గాని తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు వాళ్ల పచ్చచొక్కాల వారికి ఇచ్చినట్లుగా కాంగ్రెస్ ఉంటే వాళ్ల చొక్కాలకు ఇచ్చినట్లు ఈ రకమైన పద్దతులలో చేస్తున్నారు.

ఉ.11.00

ఎవరు అధికారంలో ఉన్నప్పుడు వారి కార్యకర్తలకు ఉపయోగపడే పరిస్థితి వస్తుంది. అందువలన ఈ విధానం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఈ చర్య స్థానిక సంస్థల హక్కులను హరించివేస్తుంది. గత ప్రభుత్వం స్థానిక సంస్థల అధికారాలను హరించి నోడల్ వ్యవస్థను తీసుకవస్తే, ప్రస్తుత ప్రభుత్వం ఆ వ్యవస్థను రద్దుచేసింది. దాని స్థానే మరల మధ్యలో పర్యవేక్షక కమిటీ పేరుతో వృద్ధాప్య ఫించనులు, పేదలకోసం నిర్మిస్తున్న గృహాలకు లబ్ధిదారుల ఎంపికలో ఈ పర్యవేక్షక కమిటీ ప్రయోజనం ఏమిటి. ఈ చర్య స్థానిక సంస్థల అధికారాలను హరించడం కాదా? కావున గ్రామ సభ తీర్మానాలే ప్రాతిపదికగా డిసైడ్ చేసే విధంగా ఉండాలి. అలా కాని

పక్షంలో గ్రామాలలో లబ్ధిదారులను ఎంపిక చేయడానికి మానిటరింగ్ కమిటీ, స్వచ్ఛంద సంస్థల ద్వారా ఏర్పాటుచేస్తే బాగుంటుంది. కావున ఈ జీవోను వెంటనే ఉపసంహరించడం బాగుంటుందని నా అభిప్రాయం.

శ్రీ సిహెచ్.రాజేశ్వరరావుః స్పీకర్ సర్, నేను మీద్వారా ప్రప్రథమంగా మంత్రిగారికి ఒక అప్పీల్ చేస్తున్నాను. ఆ తరువాత మీకు కూడా స్పష్టంగా ఒక అప్పీలు చేయదలచుకున్నాను. పార్లమెంటరీ చరిత్రలో అనేక సాంప్రదాయాలలో ఇలాంటి సవరణలు, సంస్కరణలు చేసే అవకాశము, ఆస్కారమూ ఉన్నది. ఇప్పటివరకు ఈ అంశంపై జరిగిన చర్చ గురించి నేను మాట్లాడడంలేదు. ఇందిరమ్మ సిద్ధాంతం గురించి, ఆచరణ గురించి, అందులో జరిగే మంచి చెడ్డల గురించి చాలా చర్చ జరిగింది. నేను అందులోకి పోదలచుకోలేదు. ఇప్పుడు కొశ్చన్ అవర్ కాబట్టి పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీయడానికి నాకు ఇబ్బందిగా ఉంది. ఏది ఏమైనా తమరు అధ్యక్ష స్థానంలో ఉన్నారు కాబట్టి చెబుతున్నాను. ఇప్పుడు ప్రస్తావనకు వచ్చిన జీవోలో 73వ రాజ్యాంగ సవరణ చట్టానికి తూ.చ తప్పకుండా పూర్తిగా ఆమూలాగ్రంగా వ్యతిరేకంగా ఉన్న పదాలు ఉన్నాయి. మొదటి క్లాజు, రెండవ క్లాజును చూసినట్లయితే పంచాయతీరాజ్ వ్యవస్థలో మౌలికమైన సంస్కరణలు ప్రవేశపెట్టిన కీ.శే. రాజీవ్ గాంధీ గారు తీసుకొచ్చిన రాజ్యాంగ సవరణకు నూటికి నూరు పాళ్లు గొడ్డలిపెట్టుగా ఉంది. కావున మా అందరి విన్నపాన్ని గౌరవించి పునర్విచారణకు అంగీకరించమని మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవది స్పీకర్‌గా తమరున్నారు. సామాన్య సభ్యుల చర్చలో భాగంగా కాదు. జీవో ప్రతిని మీకు పంపించాం. ఆ జీవోను ప్రైమాఫసీగా తమరు గుర్తించగలుగుతారు. ఇది రాజ్యాంగ బద్ధమైన సవరణకు పూర్తిగా వ్యతిరేకంగా పోయే ప్రమాదం ఉన్నదని అయినా ప్రైమాఫసీగా మీరు గుర్తించగలుగుతారు. స్పీకర్‌గా తమరు రాజ్యాంగాన్ని రక్షించవలసిన అధినేతగా ఈ సభ యొక్క మనోభావాలను సంపూర్ణంగా అర్థం చేసుకుని సరైన పట్టాలమీద పెట్టే విధంగా మీరు ప్రభుత్వానికి నిర్దేశించవచ్చు. రద్దు చేయమని కాదు. కనీసం పునరాలోచన చేయమని అయినా మీరు ప్రభుత్వాన్ని కోరవచ్చు కావున జీవో గురించి పునర్ విచారణ చేయండి అని స్పీకర్‌గా మీరు ప్రభుత్వానికి డెరక్షన్ ఇవ్వాలని ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ గాదె వెంకటరెడ్డినుంచి అంతరాయం)

MR.SPEAKER: One minute. రాజేశ్వరరావు గారూ, the G.O. is against the Constitutional spirit అనే మాట అన్నారు. మీకు తెలుసు. First issue before the House is that we are in question hour. ఇది ప్రశ్నోత్తరాల సమయమని దృష్టిలో పెట్టుకుని కూడా ఇక్కడ అన్ని పార్టీలు వారి వారి అభిప్రాయాలు వెల్లడించాలనే ఉద్దేశంతో అందరినీ మాట్లాడడానికి అనుమతించడం జరిగింది. ఇక రెండవది ఇప్పుడు ప్రభుత్వం సమాధానం చెప్పే ప్రయత్నంలో కూడా ప్రభుత్వం ఎక్కువ క్లారిటీ ఉండడానికి ప్రయత్నం చేశామని చెప్పారు. మీరు, ప్రభుత్వం వారి వారి అభిప్రాయాలు చెప్పినా one is selection of beneficiaries. ఈ కమిటీద్వారా లబ్ధిదారుల ఎంపిక జరగదని మంత్రిగారు వారి సమాధానంలో చెప్పారు.

(టీడీపీ సభ్యులు శ్రీ సిహెచ్. రాజేశ్వరరావునుంచి అంతరాయం)

That is the reason I wanted the Minister to reply. He has replied. మీరు దయచేసి వినండి. I also asked the Minister. He has replied. Now after his reply, if the G.O. is contradicting what the Minister has said, then definitely the Minister will correct the G.O. because what he has told the House will stand. ఇందులో అభ్యతరమేమీ లేదు.

(శ్రీ జి.కిషన్‌రెడ్డి నుంచి అంతరాయం)

శ్రీ జె.సి.దివాకరరెడ్డిః స్పీకర్ సర్, ఈ స్కీము కొత్తది కాదు. ఇటువంటివి గతంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు అన్నీ చేశాయి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ఒక్క నిమిషం ఆగండి. Let him clarify. మీరు కూర్చోండి . Something important is going on. ఎవరి తొందర వారికి ఉంటే ఎలా?

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డిః కానీ దానికి, దీనికి ప్రధాన తేడా ఏమిటంటే ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలనేది మేం కొత్తగా తీసుకు వచ్చింది కాదు. అలాగే వృద్ధులకు పెన్షన్ ఇవ్వాలనేది కూడా కొత్తది కాదు. 1981 నుంచి అనగా ఆనాడు శ్రీమతి ఇందిరా గాంధీగారి ఆదేశానుసారం ఈ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు వందల రూపాయల నుంచి మొదలుపెట్టిన ఈ పథకం ఇప్పటికి కొనసాగుతున్నది. ప్రజాప్రతినిధులు ఏ గ్రామానికి వెళ్లినా మాకు ఇల్లులేదనే మాట ఎక్కువగా వినిపిస్తుంది. ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి డా.రాజశేఖరరెడ్డిగారి పాదయాత్రవలన ఆయనకు వచ్చిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీలకు అతీతంగా ప్రతి పేదవాడికి, నిలువ నీడలేని ప్రతి ఒక్కరికీ కూడా రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ఇల్లు నిర్మించాలనే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అట్లాగే వృద్ధాప్య ఫించనుల విషయంలో కూడా నిర్ణయించడం జరిగింది. ఇప్పుడు హరీష్‌రావు గారు మాట్లాడుతూ రెండు వేల రూపాయలు తీసుకొని ఇల్లు కేటాయిస్తున్నారని చెప్పారు. నిన్న జరిగింది కదా ఎవరు అమ్ముడుపోయారో, ఎవరు కొన్నారో నిన్ననే తెలిసింది. ఆ విషయం గురించి వారు మాట్లాడితే ఎట్లా?

(తెరాస సభ్యుల నుంచి అంతరాయం)

నేను మనవి చేసేది ఒకటే. గ్రామ పరిపాలనలో అన్నిటికంటె అత్యుత్తమమైనది గ్రామసభ. గ్రామసభ మాత్రమే లబ్ధిదారులను ఎంపికచేస్తుంది. ప్రస్తుత జీవోలో ఏర్పాటు చేసిన పర్యవేక్షక కమిటీ కూడా గ్రామసభ ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణం తొందరగా పూర్తి చేయడానికి మాత్రమే. మా అనుభవానికి వచ్చిన విషయమేమంటే ఇప్పటికి మంజూరు చేసిన ఇరవై లక్షల ఇండ్లలో చాలావరకు నిర్దిష్ట కాలపరిమితిలో పూర్తిచేయలేని పరిస్థితి ఉంది. అందుకు కారణాలలో మెటీరియల్ కొరత ఉంది, కూలీల కొరత ఉంది. అధికారుల నుంచి సరైన సమయంలో సహాయ సహకారాలు లభించని సందర్భాలు కొల్లలుగా ఉన్నాయి. కావున వాటినన్నింటినీ సమన్వయం చేయడానికి ఈ కమిటీ వేశాం తప్ప ఇంకొక ఉద్దేశంతో ఏర్పాటుచేయలేదు. బేసిక్‌గా ముఖ్యమంత్రిగారి ఉద్దేశం ఏమంటే లబ్ధిదారుల ఎంపిక సక్రమంగా చేయాలి. నేను పేదవాడినని చెబితే వారికి ఇల్లు మంజూరు చేయాలి. ఫలానా వాడికే ఇల్లు ఇవ్వాలంటే ఇవ్వడానికి ఇది వెస్ట్ బెంగాల్ రాష్ట్రం కాదు. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలో పేదప్రజలే మాకు దేవుళ్లు కాబట్టే వారికి ఇండ్లు నిర్మించే కార్యక్రమం చేస్తున్నాము. ఎవరికీ కూడా రికమెండేషన్ అవసరంలేదు. మా ప్రభుత్వ ఉద్దేశమేమంటే అనర్హులకు ఏమైనా ఇల్లు కేటాయించారేమోనని చూస్తున్నారే తప్ప ఏ పార్టీకి చెందిన వారని కానీ, లబ్ధిదారుడు ఏ కులానికి, మతానికి చెందిన వాడు అని చూడకుండా కుల మతాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతున్నది. గ్రామ పరిపాలనకు సంబంధించినంతవరకు గ్రామ సభ అత్యుత్తమమైనది. ఆ సభలో ఎంపిక చేసినవారికే ఇళ్ల

కేటాయింపుకు ఎంపిక చేయడమవుతుంది. ఏక్కడైనా తప్పులు జరిగితే గ్రామసభకు విన్నవించడానికి అవకాశం ఉంటుందే తప్ప అర్హులను తప్పించి అనర్హులను ఎంపిక చేయడానికి వీలు లేదు.

MR. SPEAKER: What is that you want to add, Minister Garu?

శ్రీ డి.శ్రీనివాస్‌: అధ్యక్షా, వారు ఒక జీవోను పట్టుకొని మాట్లాడుతున్నారు. Preceding that GO there are guidelines for selection of the beneficiaries. వారికి ఆ గైడ్‌లైన్స్ గురించి కూడా తెలుసు. లబ్ధిదారులను ఎంపిక చేయడానికి గైడ్‌లైన్స్ ప్రకారం కేవలం గ్రామసభ ద్వారానే చేయాలి. దీనిలో డబ్బుల వ్యవహారం గానీ, మరే ముచ్చటగానీ లేదు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు కేటాయించబడుతుంది. లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలో సక్రమంగా జరిగి, లబ్ధిదారులను తొందరగా గుర్తించిన తరువాత పర్యవేక్షక కమిటీ పర్యవేక్షించడం కోసం పర్యవేక్షక కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుంది. గ్రామంకోసం, ప్రజలకోసం గ్రామ అభివృద్ధికోసం ఆరాటపడే వ్యక్తులను ఎంపికచేసి నామినేట్ చేయడం జరుగుతుంది. ఆ పర్యవేక్షక కమిటీ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. దానికి గ్రామ సర్పంచ్ నేతృత్వం వహిస్తాడు అన్న సదుద్దేశంతో చేసిన వ్యవహారం తప్ప మరొకటి కాదు. Guidelines for selection of the beneficiaries are separate. That has nothing to do with the G.O. Therefore, there are no contradictions. Let them understand it properly.

(అంతరాయం)

కనుక దీనిలో కాంట్రడిక్టరీ ఏమీ లేదు. చాలా స్పష్టంగా ఉంది. గైడ్‌లైన్స్ పూర్తిగా చదవితే వారికి స్పష్టమవుతుంది.

MR.SPEAKER : Now, the House is adjourned for Tea-Break for ten minutes.

**( The House then adjourned at 11-11 AM for Tea-Break for ten minutes)**

**THE HOUSE REASSEMBLED AT 11-27 AM WITH HON'BLE SPEAKER IN THE CHAIR**

* * * *

MR. SPEAKER : All Papers deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A copy of the Annual Report of the Andhra Power Finance Corporation Ltd., for the year 2005-2006, in compliance with Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956.

## 2007-2008 సం.పు ఆదాయ-వ్యయ పట్టిక (బడ్జెట్ ) -పై

గ్రాంట్ల కొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం. **XXVI** (26) - మతసంబంధ ధర్మాదాయాల నిర్వహణ
అభ్యర్థన నెం. **XL (40)** - ప్రభుత్వ రంగ సంస్థలు
అభ్యర్థన నెం. **XXXIX (39)** - ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్లు
అభ్యర్థన నెం. **XXIX** (29) - అడవులు, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, పర్యావరణం
అభ్యర్థన నెం. **XX (20)** - కార్మిక ఉపాధి కల్పన

(ప్రతిపాదించబడినవి)

**MR. SPEAKER : Now, I will request the concerned Ministers to move the Demands.**

SRI JC DIWAKAR REDDY : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.27.99.94,000/- under Demand No. XXVI (26) - Administration of Religious Endowments."

SRI MOHD. FARIDUDDIN : Sir, I beg to move :

" That the Government be granted a sum not exceeding Rs.16,25,91,000/- under Demand No.XL (40) - Public Enterprise."

ఉ.11.30

SMT P. SABITA INDRA REDDY: Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.88,17,76,000/- under Demand No.XXXIX (39) - Information Technology and Communications. "

SRI S. VIJAYARAMA RAJU: Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.389,07,11,000/- under Demand No.XXIX (29) - Forest, Science, Technology and Environment. "

SRI G. VINOD: Speaker sir, I beg to move:

" That the Government be granted a sum not exceeding Rs.202,22,10,000/- under Demand No.XX (20) - Labour and Employment. "

MR. SPEAKER Demands moved. The cut motions from 649 to 697 are deemed to have been moved.

## సభా కార్యక్రమము

(రాజ్యాంగ విరుద్ధమైన జి.ఓ. నంబరు 19ను విత్‌డ్రా చేయాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు వెల్ దగ్గరకు వచ్చి నినాదాలివ్వసాగారు)

Mr. Speaker : Now, I have a suggestion to the House. మీరు ఒక నిమిషం వినండి. The issue before the House is that I am going to take up Indiramma Housing Scheme under Rule 304, in which you have scope for discussion. Now, you have an opportunity, kindly avail it. As far as the G.O. is concerned, the matter is very clear. దీనిపైన ఇప్పటి వరకు క్వశ్చన్ అవర్‌లో చాలా చర్చ జరిగింది. మీ అభిప్రాయాలు మీరు చెప్పారు. గవర్నమెంట్ తన ఒపీనియన్ చెప్పింది. Now, I am going to take up Rule 304 pertaining to Indiramma Pensions.

(రాజ్యాంగ విరుద్ధమైన జి.ఓ. నంబరు 19ను విత్‌డ్రా చేసుకోవాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

Do you want me to run the House or not? If you want to discuss the issue, you can avail the opportunity, otherwise I will be forced to adjourn the House for the day.

(జి.ఓ. నంబరు 19 రద్దు చేయాలంటూ నినాదాల కొనసాగింపు)

The matter is very clear. If you want me to run the House, you can take it up, other wise I will be forced to adjourn the House for the day. Kindly go back to your seats. I am appealing to you once again, please go back to your seats. I have made it very clear. I will take up Rule 304.

(అంతరాయం)

అదే సబ్జెక్టు మీద ఇప్పుడు 304 ఉంది. అందులో మాట్లాడండి.

(రాజ్యాంగ విరుద్ధమైన జి.ఓ.ను రద్దు చేయాలంటూ నినాదాల కొనసాగింపు)

మీకెందుకు అంత ఆవేశము? 304లో మాట్లాడేందుకు అవకాశం వస్తుంది.

(అంతరాయం )

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవ మిత్రులకు నా అప్పీల్ ఏమిటంటే, ఇదే సబ్జెక్టు మీద రేపు డిస్కషన్ ఉంది. కాబట్టి, You can raise your voice, you can discuss and you can make a demand. లేదూ, ఇప్పుడే దీని మీద సమాధానం కావాలి, హౌజ్ నడవవలసిన పని లేదని అనుకుంటే, హౌజ్ నడవటం కష్టం. ఇప్పటికే చాలా వర్కింగ్ డేస్ కోల్పోతున్నాము. డిమాండ్స్ మీద చర్చకు అవకాశం లేకుండా పోతున్నది. ఇది ఎవరికీ గౌరవప్రదం కాదు. దయచేసి ఆలోచించండి. ప్రధాన ప్రతిపక్షంగా, బాధ్యత కల్గిన వారుగా, చాలా కాలం పరిపాలన చేసిన వారుగా, నిబంధనల్ని దృష్టిలో పెట్టుకుని, డిమాండ్స్ మీద చర్చకు అవకాశం కల్పించండి. ఎప్పుడో కాదు, రేపే మీరు మాట్లాడేందుకు అవకాశం ఉంది. కనుక దయచేసి కోఆపరేట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER: Yes, we are taking up Rule 304............. శ్రీమతి స్వర్ణ సుధాకర్

(అంతరాయం )

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, మాకు రాక రాక ఒక అవకాశం వచ్చింది. దయచేసి వారిని కూర్చోమనండి.

(రాజ్యాంగ విరుద్ధమైన జి.ఓ.ను విత్‌డ్రా చేసుకోవాలంటూ నినాదాల కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్ : స్వర్ణ సుధాకర్‌గారూ, ఒక నిమిషం కూర్చోండి. Kindly go back to your seats. You avail the opportunity. ఇదే సబ్జెక్టుపైన ఇప్పుడు ఉంది. Please avail that opportunity.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

Kindly take your seats. The matter is very clear. You cannot go on like this. I have no other option to adjourn the House for the day. Please go back to your seats and avail the opportunity. This is my last appeal.

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

The House is adjourned to meet at 8.30 a.m., tomorrow.

(Then the House adjourned at 11.37 a.m., to meet again at 8.30 a.m., Saturday, the 24th March, 2007)